ఎక్కువగా పాడి యిచ్చే పశువులను కొనుక్కొనేందుకు రైతులకు ఏదైన సౌకర్యం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ కె. వెంకటరత్నం :—విశాఖపట్టణంలో క్రొత్తగా పెట్టాము. కనుక హెచ్చుగా పాలు రావడం లేదు. డెయిరీ ఫారం నుంచి, యింకా కొంతచోటు నుంచి తీసుకువస్తున్నాము. ఇంకా అదనంగా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ఎక్కువగా పాలు సేకరించి విశాఖపట్టణానికి హెచ్చుగా సప్లయి చేయడానికి తగినంత కెపాసిటి దానికి ఉన్నది. తప్పకుండా హెచ్చుగా చేస్తాము.

శ్రీ వి. పాలవెల్లి :—పాడి పశువులను కొనుక్కోడానికి రైతులకు సహాయం చేస్తున్నారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—అది యింకా ఆలోచనలో యున్నది.

శ్రీ జి. శివయ్య :—తిరుపతి, రాజమండ్రిలో యింతవరకు ఎంత ఖర్చు పెట్టినారో సమాధానం లేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—చిత్తూరు భవన యంత్ర నిర్మాణ కార్యక్రమం పూర్తి కావచ్చినది. 12,00,790 రూపాయలు అసలు ఎస్టిమేటు. రాజమండ్రిలో ఖర్చు అయింది మొత్తం 16.76 లక్షలు.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—నం.6 పశ్చిమ గోదావరి జిల్లాలో భీమడోలు దగ్గర ఏర్పాటు చేస్తాము అని ఉన్నది. నం.7 గుంటూరులో భీమవరం తాలూకాలో ఏర్పాటు చేస్తారని యున్నది. కన్‌ఫ్యూజ్‌గా యున్నది. దయచేసి చెపుతారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—భీమడోలు, భీమవరం రెండూ కూడ పశ్చిమ గోదావరి జిల్లాలో పెడుతున్నారు. వ్రాయడం గుంటూరులో వ్రాశారు. అది విరాళాలు యిచ్చినది కనుక ఆ విధంగా వ్రాయవలసి వచ్చినది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ఎనిమిదింటిలో ఒకటి భీమవరంలో పెడతాము అన్నారు. గుంటూరు జిల్లా ఎక్కడ పశ్చిమగోదావరి జిల్లా ఎక్కడ ?

శ్రీ కె. వెంకటరత్నం :—గుంటూరుకు 8 పాల శీతల కేంద్రాలు ఏర్పాటు చేశాము. ఆ ఎనిమిదింటిలో పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం ఒకటి యున్నది. ఇవన్నీ యునిసెఫ్ వారు విరాళాలు యిచ్చినవి. కనుక ఈ లిస్టులో ఒకటే వరుసలో పడ్డాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మాకు అర్థం కాలేదు. గుంటూరు జిల్లాలోది పశ్చిమ గోదావరి జిల్లాలో పెట్టాము అని చెపుతున్నారు. Out of the eight cooling centres for Guntur area, one cooling centre will be located at Bhimavaram, West Godavari District.

శ్రీ కె. వెంకటరత్నం :—గుంటూరు పశ్చిమగోదావరి జిల్లాలో అంతర్జాతీయ శిశు సంక్షేమ విరాళాల క్రింద యివ్వబడిన 8 పాల శీతల యంత్రాలు గుంటూరు బాపట్ల, తెనాలి, నరసరావుపేట తాలూకాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో

భీమవరంలో నిర్మాణం చేయబడును. దీనికి 40 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినది. ఆ రెండింటిని కలిపి ఒకసారి పెట్టినందువల్ల దానిలో పడ్డది. అంతకన్న యింకేమి లేదు.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—ఇప్పుడు కేవలం గేదెపాలు, ఆవుపాలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఇతర జంతువుల పాలు అంటే మేకపాలు సప్లయి చేస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—మేకపాలు యింతవరకు రాలేదు.

శ్రీ జి. బి. అప్పారావు (జామి) :—ఈ మధ్య పత్రికలలో చూశాము. పాలతో బాటు చెత్త చెదారం టామాటో తొక్కలు, ఉల్లిపాయ తొక్కలు కూడ సరఫరా చేయబడ్డాయని. అలా చేయడం ప్రభుత్వ పథకమా, లేకుంటే దానిని అరికట్టి దానికి ప్రభుత్వం ఏదైనా కృషి చేస్తున్నదా ?

శ్రీ కె. వెంకటరత్నం :—అట్లా ఏమి లేదు. అప్పారావుగారు చెప్పినట్లు ఎక్కడా యుండదు. పరిశుభ్రంగానే తయారు చేసి యిస్తారు.

శ్రీ జి. అప్పారావు :—నా అభిప్రాయం కాదు. పత్రికలలో వచ్చినది. సీసాలలో టమాటా తొక్కలు, ఉల్లిపాయ తొక్కలు ఉన్నాయి. యింకా ఏమేమి ఉన్నాయో అంతమందికి తెలియదు. అందుచేత దయచేసి అలాంటిది లేకుండా అరికట్టి దానికి కృషి చేయాలి.

శ్రీ కె. వెంకటరత్నం :—ఆ విధంగా ఉండదు. చాల పరిశుభ్రంగా ఉంటాయి. చేతితో తాకబడకుండా కూడ సీసాలలో నింపి పట్టణాలలో సప్లయి చేస్తున్నారు. అందుకని వాటిలో ఏమి ఉండవని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఈ పాల శీతల కేంద్రాలకు-యునెసెఫ్ నుంచి గాని, యితర దేశాలనుంచిగాని మన ప్రభుత్వానికి గిఫ్ట్‌గా వచ్చిన మెషినరీ అంతా, మొత్తం మెషినరీ అంతా ఆంధ్ర ప్రాంతంలోనే పెట్టారు. యిక్కడ ఒక్కటి కూడా పెట్ట లేదని ప్రచారం యిక్కడ తీవ్రంగా జరుగుతున్నది. అది ఎంత వరకు యదార్థం ? అవి ఎన్ని వచ్చాయి ? వాటిని ఎక్కడెక్కడ పెట్టారో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఇక్కడ అంటే తెలంగాణాలో అనే వుద్దేశంతో వారు చెబుతున్నారనుకుంటాను. తెలంగాణాలో కూడా ఏర్పాటయి వున్నవి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అట్లా గిఫ్ట్‌గా మన ప్రభుత్వానికి వచ్చినవి ఒక్కటి కూడా యిక్కడ లేదనే ప్రచారం ఎక్కువగా వున్నది. మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పడం అవసరమని నాఅభిప్రాయం.

శ్రీ కె. వెంకటరత్నం :—హైదరాబాద్ సెంట్రల్ డెయిరీ ఫారమ్‌లో— షాద్‌నగర్, భువనగిరి, కర్నూల్, జహీరాబాద్‌లో వున్నవి. వరంగల్లులో కూడా ఒకటి వున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అవి గిఫ్టుగా వచ్చినవేనా —యీ మెషిన్స్ ?

శ్రీ కె. వెంకటరత్నం :— నిజామాబాదులో కూడా, నాలుగు లక్షల రూపాయిల ఎస్టిమేషన్‌తో, అక్కడ కూడా ఒకటి పెట్టబోతున్నాం, అట్లాగే........

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను అడిగిన ప్రశ్నను వారు అర్థం చేసుకోలేదు. ఎక్కడెక్కడ యీ పాలశీతల కేంద్రాలు వున్నాయి ? అని నేను అడగలేదు. బయటనుంచి, యితర దేశాలనుంచి యీ కూలింగ్ మెషినరీ, యితరత్రా మెషినరీ యీ కేంద్రాలకు సంబంధించినది మన ప్రభుత్వానికి, గిఫ్టుగా వచ్చినవి కేవలం ఆంధ్ర ప్రాంతంలోనే పెట్టారు. యిక్కడ ఒక్కటి కూడా పెట్టలేదనేది తీవ్రంగా ప్రచారంలో వున్నది. అది ఎంత వరకు వాస్తవం ? ఇతర దేశాలనుండి మన ప్రభుత్వానికి ఎన్ని అటువంటివి గిఫ్టుగా వచ్చాయి ? ఎక్కడెక్కడ పెట్టారు ? అని నేను అడుగుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :—ఇప్పుడు నేను చదివాను. తెలంగాణాలో కొన్ని చోట్ల ఏర్పాటు చేశాము. ఇంకా కొన్ని చోట్ల ఏర్పాటు చేయబోతున్నాం. ఇకపోతే ఆంధ్ర ప్రాంతంలోని, హెచ్చు భాగం పాలు అక్కడే అవసరం కలిగేట్లుగా కనబడుతున్నది. అందుకొరకు, హెచ్చు భాగం తెలంగాణా ఏరియాలో కూడా అన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి స్కీమ్సు కూడా వున్నవి. ఆ స్కీమ్సు ప్రకారంగా, హెచ్చుగా యిక్కడ కూడా ఏర్పాటు చేస్తామని మనవిజేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—ఇందాక, కాగితాలు చూడడంలో పొరబాటు పడ్డారు, అదుర్దాపడ్డారు మంత్రిగారు. ఇప్పుడు వారే ఒక ప్రశ్నకు యింకొక సమాధానం చెబుతున్నారు. ఫ్రీగిఫ్టుగా యునెసెఫ్ నుంచి, యితర దేశాలనుంచి మనకు ఎన్ని యంత్రాలు, పరికరాలు వచ్చాయి ? వాటిని ఎక్కడెక్కడ ఆంధ్ర ప్రాంతంలో ఎన్ని, తెలంగాణా ప్రాంతంలో ఎన్ని—ఏర్పాటు చేశారు ? అని వారు అడుగుతున్నారు.

శ్రీ కె. వెంకటరత్నం :—ఇక్కడ చెప్పినవన్నీ తెలంగాణాలో వున్నవి. ఒక్క విజయవాడ సెంటర్ అధ్వర్యాన నాలుగు పాలశీతల కేంద్రాలు వున్నవి. అవి—హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, యీరంకిలాకు, పామర్రులలోవున్నాయి. మిగతావన్నీ కూడా యిక్కడే వున్నాయి, ఇంకా వస్తున్నవి.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):—ఇతర దేశాలనుంచే మనకు బహుమతిగా వచ్చిన మెషిన్స్ ఎన్ని ? అందులో తెలంగాణాలో ఎన్నివున్నాయి ? ఆంధ్రలో ఎన్ని వున్నాయి ?

శ్రీ కె. వెంకటరత్నం :— ఆంధ్రలో ఒకటి వున్నది; తెలంగాణాలో ఒకటి వున్నది.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఈ పాలశీతల కేంద్రాల వలన ప్రభుత్వానికేమైనా లాభం వస్తున్నదా ? తరువాత, మిల్క్‌పౌడర్ పాలు అమ్ముతున్నారు. ఈ మిల్క్‌పౌడర్ అంతా గిఫ్టుగా వస్తున్నదా ? లేకపోతే ప్రభుత్వం కొంటున్నదా ? ఎందుకంటే యీ పాలు అంతా కూడా ఐస్క్రీ ప్రయోజనాలకొరకు తీసుకొచ్చి అమ్ముతున్నారు;

గ్రామాలలో రైతులకు ఏమైనా ప్రయోజనకారిగా యీ మిల్క్ ప్రాజెక్ట్సు నిర్వహింప బడుతున్నవా ?

శ్రీ కె. వెంకటరత్నం :— ఈ పాల కేంద్రాలవలన గ్రామాలలో వున్న సామాన్య జనానికి — ఒక గేదెను పెంచుకున్నప్పటికి, రెండు గేదెలను పెంచుకున్న ప్పటికి, లేక ఒక ఆవును పెంచుకున్నప్పటికి. కనీసం ఒక్కొక్క గేదెకు పది శేర్ల పాలు వస్తుంది; అంటే పన్నెండున్నర రూపాయల ఆదాయం వస్తుంది. వారు త్రాగగా వున్న పాలను వారు అమ్ముకోవచ్చు. దానివలన, కుటుంబానికి కూడా ఆర్థికంగా కూడా లాభం కలుగుతుంది. పాలపొడి వ్యవహారంలో — యింత వరకు పాలపొడి యింతా చేయలేదు, శాంపిల్‌గా 22 టన్నులు చేశామని చెప్పాము. అది యింకా మార్కెట్లోకి వెళ్ళలేదు.

శ్రీ ఎస్. వేమయ్య :— నేను యీ ప్రశ్నను రిపీట్ చేసినట్లు అవుతుందేమో మంత్రిగారికి వినబడడం లేదో, లేక మేము ప్రశ్న అడగడంలో పొరబాటు వుందో ఏమోగాని వారు మేము అడిగిన ప్రశ్నకు సరియైన సమాధానం చెప్పడం లేదు, ఇక్కడ ఒక ప్రచారం జరుగుతున్నదని రాఘవరెడ్డిగారు చెప్పారు. గిఫ్ట్‌గా ఎన్ని వచ్చాయి ? ఎన్ని ఆంధ్రలో పెట్టారు ? ఎన్ని తెలంగాణాలో పెట్టారు ? అనేది స్పష్టంగా చెప్పమని పదేపదే అడగడం జరిగింది. వారివద్ద ఇన్‌ఫర్‌మేషన్ వుంటే చెప్పాలి, లేకపోతే కనుక్కుని చెప్పాలి. కాని ప్రశ్న ఒకటైతే వారిచ్చే సమాధానం యింకొకటి.

శ్రీ కె. వెంకటరత్నం :— ఆంధ్రలోవున్న వాటినిగూర్చి నేను యింతకుముందు మనవిచేశాను. విజయవాడ సెంటర్ ఆధ్వర్యాన నాలుగు వున్నాయి. ఆ నాలుగు ఛిల్లింగ్ సెంటర్సు........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అవి గిఫ్ట్‌గా వచ్చినవా ? ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎన్ని గిఫ్ట్‌గావచ్చినవి ? అందులో విజయవాడదికూడా ఉచితంగా వచ్చినదా ?

శ్రీ కె. వెంకటరత్నం :— విజయవాడ, హైదరాబాద్ యీ రెండూ కూడా ఉచితంగా వచ్చినవే.

శ్రీ సి. వి. కె. రావు :— మంత్రిగారు 8-30 గంటలకు ప్రశ్నను ఆన్సర్‌చేస్తూ - హౌస్‌లో ప్లేస్‌చేసినదానిలో, స్టేట్‌లో నాలుగు మిల్క్ డెయిరీస్ వర్క్ చేస్తున్నట్లుగా చెప్పారు. 9-15 నిముషాలకు అదే ప్రశ్నలో, రాష్ట్రంలో అయిదు డెయిరీస్ పని చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ 75 నిమిషాలలో ఒక డెయిరీ పెరిగిపోయింది. కొన్ని లీటర్ల పాలు పొదుగునుంచి మా యింటికి వచ్చేశాయి. దీనిని గురించి మంత్రిగారు ఏమి చెబుతారు ?

శ్రీ కె. వెంకటరత్నం :— మంచి ప్రశ్నే వేశారుగాని, ఇది ఎప్పుడో, లోగడ వున్న మంత్రిగారు. తయారుజేసి పంపించారు. ప్రస్తుతం వున్న పరిస్థితినిగూర్చి నేను తెలియజేశాను.

### TAX ON LOCAL LORRIES

192—

*129 (1559) Q.—Sri Ahmed Hussain (Sitarambagh):—Will the hon. Minister for Transport be pleased to state:

(a) whether Government is considering a proposal to reduce the rate of tax on local lorries of Hyderabad;

(b) if so, what will be the rate of tax of the reduction; and

(c) whether it is a fact that Secretary Regional Transport Authority, Hyderabad, and Commissioner, State Transport Authority, Andhra Pradesh, have recommended strongly to reduce the rate on local lorries.

The Minister for Transport (Dr. M. N. Lakshminarasayya):—(a) No, Sir.

(b) Does not arise.

(c) It was recommended that old vehicles playing locally may be given some tax concession.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ :— గౌరవనీయులైన మంత్రిగారికి యిక్కడి లారీల పరిస్థితి తెలుసు. పెట్రోల్‌తో నడిచేలారీలు. చాలా ఓల్డ్ వెహికిల్స్, రోజుకు పదిహేను రూపాయిలుకూడా రావు. హైదరాబాదులోనడిచే వాటిపైకూడా మొత్తం రాష్ట్రంలోనడిచే వాటిపై మాదిరిగా టాక్సువేయడం ఏమి న్యాయం? దీనిని గురించి మంత్రిగారు తిరిగి ఆలోచిస్తారా?

శ్రీ డాక్టర్ యం. యన్ లక్ష్మినరసయ్య :— ఇది ప్రభుత్వ కన్సిడరేషన్‌లో వున్నది. ప్రస్తుత పరిస్థితి వాస్తమేనని నేనుకూడా అనుకుంటున్నాను. చాలా రిప్రిజెంటెషన్స్‌కూడా వచ్చాయి.

శ్రీ అహమ్మద్ హుస్సేను :— ఎంతలోగా చేస్తారు? త్వరలో అవుతుందా?

డాక్టర్ యం. యన్. లక్ష్మినరసయ్య :— ఎంత శీఘ్రంగా వీలయితే అంత శీఘ్రంగా చేస్తాం.

శ్రీ ఆర్. మహానంద :— కేస్కార్ సంఘం, అప్పాయింటెడ్ బై సెంట్రల్ గవర్నమెంట్, యీ లారీస్. ట్రాన్స్‌పోర్టు విషయంలో, ఎక్కువ రేట్ వుండే విషయంలో, ప్రస్తుత పరిస్థితులన్నీ సమీక్షించి యీ రేటు తగ్గించాలని సిఫార్సు చేసినది. ఆ సిఫార్సులు ప్రభుత్వానికి అందినదా, దానిపై ఏమి ఆలోచించారు?

డాక్టర్ యం. యన్. లక్ష్మినరసయ్య :— ఆ ఇన్‌ఫర్‌మేషన్ నావద్ద లేదు. ప్రత్యేక ప్రశ్న వేయండి.

### REDUCTION OF TAX BY VIZAG. MUNICIPALITY

193—

*689 (7287) Q.—Sri N. Raghava Reddy:—Will the hon. Minister for Municipal Administration be pleased to state;

(a) whether it is a fact that the Government have suggested to Visakhapatnam Municipality to reduce the Municipal taxes in the case of Coromandel Fertilisers Factory from Rs. 78 lakhs to 2½ lakhs.

(b) if so, the reasons therefor, and

(c) the amount of profits earned by the said factory last year?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu): (a) No, Sir.

(b) Does not arise.

(c) According to the information furnished by the Company, the profits earned by it for the year ending September, 30, 1967 are as follows:—

| | |
|---|---|
| Gross profit: | Rs. 29,23,133 |
| Net profit: | Rs. 6,39,100 |

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—కోరమండల్ ఫ్యాక్టరీకి విశాఖపట్టణం మునిసిపాలిటీ ఏవిధమైన పన్ను రాయితీకూడా యివ్వలేదా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఇవ్వలేదు.

Mr. Speaker :—Questions and Answers are over. Answers for the other questions will be laid on the Table of House·

Now, there is a short notice question standing in the name of Smt. T· N. Anasuya Devi and Sri A· Narasinga Rao.

## SHORT-NOTICE QUESTION AND ANSWER

### Drought Conditions in Chittoor Dist.

S. No. 210—A.

S.N.Q.No. 1723-R (S.N.Q) Smt. T.N. Anasuya Devi (Thamballapalle) and Sri A. Narasinga Rao (Madanapalle) :—Will the hon· Minister for Revenue be pleased to state :

(a) Whether the Government has received any reports either from officials or from Non-officials regarding the failure of rains scarcity of drinking water, fooder and non-agricultural operations in Western taluks and specially in Madanapalli taluk in Chittoor district; and

(b) if so, the action taken by Government to meet the situation?

Sri P. Thimma Reddy :—(a) Yes, Sir.

(b) All the required relief measures to mitigate the sufferings of the affected people have already been taken, in all the districts including Chittoor district. How ever, the situation is being carefully watched.

శ్రీమతి టి. ఎన్. అనసూయా దేవి :—నాదీ మంత్రిగారిదీ ఒకే ప్రాంతం వారికి యీ పరిస్థితిగురించి నేను ప్రత్యేకంగా ఏమీ చెప్పనక్కరలేదు కాని వారు అన్ని రకాల సదుపాయాలూ చేశామని చెబుతున్నారు. కాని అక్కడ ఏమీ జరగలేదు. గత పది సంవత్సరాలనుంచీ మేము అనుభవించని నీటి కొరత ఇప్పుడు మా ప్రాంతములో ఏర్పడివున్నది. గత రెండు మాన్సూన్స్ నుంచీకూడా ఎంతో ఆశతో ఎదురు చూస్తుంటే కూడా, మాన్సూన్స్ ఫెయిల్ కావడంవల్ల దుర్భిక్షభూమియిన్నినట్లే ఉంది. మాకు వెట్ క్రాప్స్ కలలో వార్త, డ్రై క్రాప్సుకుకూడా ఇంతవరకు విత్తనాలు కూడావాటలేదు; ఎస్పెషల్లీ మదనపల్లి తాలూకాలో డ్రింకింగ్ వాటర్ సప్లయి విషయంలో మా ప్రాంతంలో వంద ఆడుగుల లోతుకు వెళ్లేటప్పటికి బండ పడుతుంది. గవర్నమెంటు 8 వ మట్టములో బ్లాస్టింగుకు యిస్తానంటుంది. 600 రూపాయలు చేతినుంచి పడుతుంది కాబట్టి ఏ కాంట్రాక్టరూ కూడా ముందుకు రావడం లేదు. మా సమితికి కలెక్టరుగారు 22 వేలో 32 వేలో డ్రింకింగ్ వాటర్ వెల్సును లోతు చేయడానికి యిచ్చారు. కాని మేము ఆ డబ్బు వాడుకునే పరిస్థితిలో లేము. కాంట్రాక్టరు ఎవ్వరూ కూడా నష్టం పెట్టుకొని డీపెన్ చేయడానికి ముందుకు రావడం లేదు. అందులో, డైనమైట్ బ్లాకు మార్కెటులో కొనవలసివస్తోంది. డైనమైటు గవర్నమెంటు సప్లయి చేసే ఏర్పాటు చేసి, బ్లాస్టింగు రేట్లు రివైజు చేస్తేనే కాని మేము ఎంత ఫండు యిచ్చినా వాడుకోలేము. క్రిందటి సంవత్సరం మంత్రిగారు మా నియోజకవర్గం వచ్చినప్పుడు 70-80 గ్రామాలలో బావి అనేమాట కూడా లేదని కూడా మెమొరాండం యిచ్చాము. క్రిందటి సంవత్సరం రిగ్ పంపిస్తున్నాము అన్నారు. ఇప్పటికీ దాని జాడ లేదు. ఫాడర్‌కు కూడా కష్టంగా వుంది. చెరువులు ఎండిపోయివున్నాయి, చెరువులు, కూములూ రిపేర్సు చేయిస్తే వాన వచ్చినప్పుడైనా నీటిని ప్రిజర్వ్ చేసుకోడానికి వీలవుతుంది. పశువుల గోడు నేను చెప్పలేను. అది అందరికీ తెలిసిన సంగతే. నీళ్ళు, మేత వెతుక్కుంటూ వాటంతటవే మైసూరు స్టేటుకు వెళ్ళిపోయాయి. గడ్డిని బిస్కట్లువలె, పిప్పర్‌మెంట్స్ వలె కె. జి. ముప్పది పైసలకు అమ్ముతున్నారు. వంద కె. జి. లు వుంటేగాని ఒక్క పశువుకు మేత వేయలేము. ఫెయిర్ ప్రైస్ షాపులలో శేరు బియ్యంలో అర్థశేరు ఇసుకరాళ్లు వుంటున్నాయి. మంత్రిగారు ముఖ్యంగా బ్లాస్టింగు రేట్లు గురించి చెప్పాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ వున్నవే. తమరికి కూడా తెలిసినవే. రాయలసీమలో యీ కరువుకు సంబంధించి ప్రభుత్వాలు గడచిన కాలంలో ఏమి చేశాయో, ఏమి చేస్తున్నాయో ఇంతవరకూ సంతృప్తికరంగా లేదని చెప్పడానికి నేను సాహసించవలసివస్తోంది. దీనికి ప్రభుత్వం కూడా ఏమీ చేయలేని స్థితిలో వుంది. బోరింగ్సు రిగ్స్ అనుకున్నాము, క్రితం సంవత్సరం కొద్దిగా వచ్చాయి. అనంతపురం జిల్లాలో ప్రారంభం చేశాము, కర్నూలు జిల్లాలో కొంత ప్రారంభం చేశాము. 400 బోర్ హోల్స్ వేయగలిగారు. వచ్చే సంవత్సరాలలో ఇవి ఎక్కువ అవుతాయని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఒక చిన్న మీటింగు కూడా ఏర్పాటు చేశారు. గడచిన సంవత్సరం పెద్ద యిబ్బంది వచ్చింది, జిల్లాలలోనూ వర్షాభావం వచ్చి ప్రతి చోట కూడా హాహాకారాలు బయలుదేరాయి. చేయగలిగిన సహాయం అందరికీ పంచేటప్పటికి చాలా తక్కువగా వచ్చింది. కాని, యీ వర్క్సు అరేంజిమెంటులో కూడా కొన్ని డిఫెక్ట్సు వున్నాయి. అవి త్వరలోనే

కరెక్టు చేస్తామని అనుకుంటున్నాము. ప్రభుత్వం రాయలసీమలోవున్న పరిస్థితుల గురించి తెలుసుకునే వుంది. నిన్ననూ, యీ వేళ మట్టుకు కొంత ఊపిరి ఆడుతున్నది. కర్నూలు జిల్లాలోను, అనంతపురం, కడపలలోనూ కొంచెం వర్షాలు పడ్డాయని తెలుస్తోంది. కాని, చిత్తూరు జిల్లాలో యింకా పడినట్లు కనబడటం లేదు. అనంతపురం జిల్లాలో కొంత భాగంలో పడినట్లులేదు. దేవుడు దయతలచి వర్షాలుపడితే కొంచెం తేరుకోడానికి అవకాశం వుంటుంది. జనవరి నెలనుంచి డ్రింకింగ్ వాటర్ డిఫికల్టీ వుంటుంది. మిగతా వర్కుల గురించి ప్రభుత్వం శ్రద్ధ చేస్తుందని మట్టుకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి :—వర్షం పడినంత మాత్రాన రిలీఫ్ రాదు. ఇప్పుడు డ్రై క్రాప్పుకు సంబంధించినంతవరకూ సీజను అయిపోయింది. మే నెలనుంచి కూడా జిల్లాలలో పరిస్థితులు బాగా లేదన్నప్పుడు అసలు ప్రభుత్వానికి కలెక్టరుల నుంచి ఎప్పుడు రిపోర్ట్సు వచ్చాయి? వచ్చినతరువాత, ఎన్నినెలలకు తరువాత చర్య తీసుకొనడానికి ఆలోచన చేశారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వర్షాలు వస్తుంటేనే కరువు పోతుందని చెప్పడం న్యాయం కాదు. ఒకసారి కరువు వస్తే దాని ప్రభావం మళ్లా పంట చేతికి వచ్చే వరకూ వుంటుంది. అది ప్రభుత్వానికి ద్యోతకమే. రిపోర్టుల విషయం ఏమీ కొత్త కాదు. రిపోర్టులు వస్తే పరిశీలన చేయాలి. అదంతా అయ్యేటప్పటికి మూడు నెలల నుంచి ఆరు నెలలు పట్టుతూవుంటుంది. ఇవన్నీ కరెక్టు చేయడానికి మనం ప్రయత్నం చేయాలి.

శ్రీ ఎస్. వేమయ్య :—ఈ సంవత్సరం త్రాగునీటికి చాలా యిబ్బందిగా వున్నది. మంత్రిగారు చిత్తూరు జిల్లాలోనే కాకుండా అన్నిచోట్ల కూడా వుందని ఒప్పుకున్నారు. ఫామిన్ వర్క్సు క్రింద మంచినీటి బావులు ప్రారంభించినవి కూడా డబ్బు లేదని ఆపేశారు. కలెక్టరులు కూడా డబ్బు రాలేదు, నిలిచిపోయాయని చెబుతున్నారు. స్టార్టు చేసిన పనులకు డబ్బు కేటాయించి, పంపుతారా? త్రాగేనీటికి కొరత వున్న చోట్లకు డబ్బు కేటాయింపుచేసి పంపుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—రాష్ట్రమంతాకూడా త్రాగే నీటికి సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనే ప్రభుత్వ సంకల్పం. ప్రయత్నంకూడా నెల్లూరు జిల్లాలోకూడా పరిస్థితులు బాధాకరంగా వున్నాయని నాకు తెలుసు. నేను ఆ ప్రాంతమంతా నాలుగైదు రోజులు తిరిగాను. మళ్లా 29 వ తేదీన వెళదామనుకుంటున్నాను. అక్కడ శాసన సభ్యులతో కలెక్టరుతో మాట్లాడి చేయగలిగినదంతా చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరసింగరావు :—వర్షాలు లేవని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. చిత్తూరుజిల్లాకు కరువుపనులు చేయించడానికి డబ్బు కేటాయించారా? బావులకు కొన్ని అడుగులుపోయినతరువాత బండ పడితే బ్లాస్టింగు మెటీరియల్ దొరకడంలేదు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను ప్రారంభమైనప్పటినుంచి రిగ్సు కావాలని ఆందోళన చేస్తున్నా ఇంతవరకు రిగ్ ఎలా వుంటుందో మేము చూడలేదు. ఒక రిగ్ తెప్పించి మదనపల్లి తాలూకాకు డ్రింకింగ్ వాటర్‌కు ఎద్దడి లేకుండా చేస్తారా? పశుగ్రాసానికికూడా కష్టంగా వుంది. అదికూడా సప్లయి చేసే విషయం ఆలోచనలో వుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—వెంటనే నాలుగైదు రిగ్సు చిత్తూరు జిల్లాకు పంపుతున్నాము. వాటిలో ఒకటి ప్రత్యేకంగా మదనపల్లి తాలూకాకి పంపమని చెప్పడం జరిగింది. ఇంకా వర్షఋతువు ఉందికాబట్టి జనవరినుంచి బ్లాస్టింగ్ మెటీరియల్ మళ్లా బ్లాక్ మార్కెటులో కొనకుండా యేర్పాటుచేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి (పిలేరు) :—చిత్తూరుజిల్లాలో పడమటి తాలూకాలలో కరువు చాల ఎక్కువగా వుంది అని మంత్రిగారికి తెలుసును. అక్కడ కరువునివారణ కార్యక్రమాలు సరిగా జరగడంలేదని ఫిర్యాదుచేయడం జరిగింది. ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితిదృష్ట్యా అదనంగా డబ్బు కేటాయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పడమటి తాలూకాలలోనే కాదు. చిత్తూరు తాలూకాలో కూడా పరిస్థితులు ఏమీ బాగులేవు. చంద్రగిరిలో కొన్ని ప్రాంతాలు; జిల్లాలో అక్కడక్కడ బాధాకరంగా ఉన్నాయని నాకు తెలుసును. దీనికి ప్రత్యేకంగా ఈ మధ్యనే కొంత డబ్బు శాంక్షను చేయడం జరిగింది. అవసరం అయితే యింకా కొంచెం ఎక్కువ యివ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి (ప్రొద్దుటూరు):-రెడ్డి వచ్చే మొదలాడు అన్నట్లుంది, వర్షం లేదంటే లాస్టియరు జూలైవరకు పడలేదుకదా అని కలెక్టరుగారు చెబుతూ ఉంటారు. తరువాత పడలేదు, పడనేదు అని చెప్పినతరువాత ఫ్యామిన్ వర్క్సు స్టార్టు చేశామంటారు. స్టార్టుచేసిన తరువాత రెండురోజులు చినుకులు పడినతరువాత అమౌంటు లాప్సు అయిపోయిందని చెబుతారు. ప్రతి సంవత్సరం యిదే జరుగుతోంది. పర్మనెంటుగా రాయలసీమకు అప్‌లాండ్ ప్రాంతం కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టి పూర్తిగా సహాయం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది, అధ్యక్షా.

శ్రీ ఎం. బి. రాజారావు (మడకసిర) :—అధ్యక్షా, మంత్రిగారు పోయిన సంవత్సరం అన్ని జిల్లాలలో డ్రాట్ వచ్చినందువల్ల రిలీఫ్ స్ప్రెడ్ చేయవలసివచ్చిందని చెప్పినారు. ఈసారి ఆ పరిస్థితులు ఏమీ లేవు. అక్కడక్కడ పాకెట్సుమాత్రం ఉన్నాయి. ఉదాహరణకు మడకసిర, హిందూపురంలో కొన్ని భాగాలు, పెనుగొండలో కొన్ని భాగాలు, మిగత ప్రాంతాలలో వర్షం పడినప్పటికి అక్కడ మాత్రం యింకా వర్షం రాలేదు. వీటిని సెపరేటుచేసి స్పెషల్ అలాట్మెంట్‌చేసి స్పెషల్‌రిలీఫ్ యిస్తే బాగుంటుంది. లేకపోతే అన్ని జిల్లాలు పంచుకోవడం ఆ ప్రాంతములకు లేకపోవడం జరుగుతున్నది. దాన్నిగురించి ఆలోచస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఫ్యామిన్ ఎక్కడా ఉండకూడదని శాసనసభ అంతా దేవుని ప్రార్థిస్తూ ఉంది. ఫ్యామిన్ ఏరియాస్‌గురించి పత్రికాయూపాన సభ్యులందరికీ తెలిసినదే. ముఖ్యమంత్రిగారు ఈమధ్య ఆ ప్రాంతాల సభ్యులను పిలిపించి వారితో చర్చ చేయడం జరిగింది. చేతనయినంత సహాయం చేయడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ యస్. పి. నాగిరెడ్డి(మైదకూరు) :—రెవిన్యూమంత్రిగారు చిత్తూరు జిల్లాకు 4 రిగ్సు సప్లయి చేశామన్నారు. పోయిన సంవత్సరంనుంచి కడపజిల్లాకు రెండయినా ఇవ్వండిఅంటే ఇవ్వలేదు. అక్కడ చాలా కష్టంగా ఉంది. లారీలతో నీరు మోసుకుంటు

న్నారు. రెవిన్యూమంత్రిగారు మా జిల్లాకుకూడా రిగ్సు వచ్చేటట్లు చేస్తే బాగా ఉంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—రాయలసీమలో అన్ని జిల్లాలకు సప్లయి చేస్తున్నాము. చిత్తూరుజిల్లా ప్రశంస వచ్చిందికాబట్టి ఆ జిల్లాకు యిచ్చినటువంటివి చెప్పాను.

శ్రీమతి టి. ఎస్ అనసూయదేవి:—ఇప్పుడు బ్లాస్టింగ్ మెటీరియల్ సప్లయి చేస్తానని మంత్రిగారు చెప్పారు. కాని బ్లాస్టింగ్ రేట్సు రివైజ్ చేయడం గురించి చెప్పలేదు. ఎంత డబ్బు యిచ్చినప్పటికి కంట్రాక్టర్సు ముందుకు రావడంలేదు వారి చేతిలో నష్టం పెట్టుకుని డీపెన్ చేయడానికి. బావుల అడుగులో బండపడుతుంది. చెరువులు ఎండిపోయినాయి. వాటిని మరమ్మత్తు చేస్తే వాన వచ్చినప్పుడు ప్రిజర్వ్ చేయడానికి వీలవుతుంది. మనుష్యులకు కూలి దొరుకుతుంది.

శ్రీ పి తిమ్మారెడ్డి :—దానికి సంబంధించిన ఉద్యోగస్థులతో మాట్లాడి ఏ సహాయం చేయడానికి వీలవుతుందో చేస్తాను.

శ్రీ కె సి. శ్రీరంగయ్య (సింగన్నమాల) :—అధ్యక్షా, మంత్రిగారు యిప్పుడు కొద్దిగా వర్షాలు పడ్డాయి, మెరుగైనదన్నారు. మెరుగు అయినప్పటికి యిప్పటివరకు విత్తనం అనేది పడలేదు. వర్షం వచ్చినప్పటికికూడా విత్తనం వేసుకొనే అవకాశం లేదు ఫేమిన్ ఫండ్స్ రిలీజ్‌చేసి కరువుపనులు ఏర్పాటుచేయకపోతే మేము ఇక్కడ నుంచి పోయిన వెంటనే ప్రజలు మమ్ములను అడుగుతారు. మమ్ములను పీక్కుతింటారు. ఫండ్స్ రిలీజ్ చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అనంతపురం తాలూకా మిగతా ప్రాంతాలకంటె కొద్దిగా నయంగా ఉంది. రేగడి నేలలో వర్షాలు పడితే ఏదయినా వేసుకొనడానికి అవకాశం ఉంది. ఎర్రనేలలో ఎక్కడైతే యిదివరకు పండలేదో అక్కడ కొంచెం నష్టపడతారు. అవసరాన్నిబట్టి చేయగలిగింది ప్రభుత్వం చేస్తుంది.

Sri G. Sivayya: Sir, Tirupathi is a big centre with 10,000 Students and 20,000 other people. It is a pilgrim centre. There is no drinking water facility. All wells, with no exception, have dried up It is necessary for the Government to rush with all the materials so as to provide water failing which something may happen. Sir, will the Government kindly consider at least to rush through?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా. నిజమే. మునిసిపల్ చైర్మన్‌గారు డెప్యుటేషన్ వచ్చినారు. ముఖ్యమంత్రిగారిని కలుసుకున్నారు. వెంటనే తిరుపతిలో ఫర్ ది స్పెషల్ యూజ్ ఆఫ్ తిరుపతి మునిసిపాలిటీ ఏర్పాటు చేశారు.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :-అధ్యక్షా. మంత్రిగారు రైతు కనుక వారికి తెలుసును. రేగడి నేలగాని ఎర్ర నేలగాని పోయిన సంవత్సరం వేసిన పంటే ఈ సంవత్సరంకూడా వేసినట్లయితే ఫలసాయం రాదని మంత్రిగారికి తెలుసును. కనుక వర్షాలు వచ్చినవని తృప్తిపడకుండా కరువు ప్రాంతంనుంచి వచ్చిన మంత్రిగారు కనుక

వెంటనే రిలీఫ్ మెజర్సు తీసుకుని ఆ డ్రింకింగు వాటరు ప్రాబ్లెం సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? కలెక్టర్సు మూడు నాలుగు మాసాలనుంచి అలార్మింగ్ రిపోర్ట్సు పంపినప్పటికి ప్రభుత్వం కదిలినట్లు లేదు. తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అనంతపురం కలెక్టరు చాలా యాక్టివ్ కలెక్టరు, మిగతా జిల్లాలవారితో పోల్చిచూస్తే. అనంతపురం జిల్లాకు స్పెషల్ అటెన్షన్ యిచ్చినట్లు కన్పిస్తున్నది. అవసరాలు ఉన్నాయి అందువల్ల అనంతపురం జిల్లాకు చేయవలసినంత చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—వర్షం పడినంతనే కరువు పోయిందనే అభిప్రాయం మంత్రివర్గానికి ఉన్నట్లు ఉంది. అలా కాదు. కమిటల్‌గా ఆ యా కలెక్టర్సు పంపించిన రిపోర్ట్సు ఉన్నాయి. తప్పకుండా ఆమోదిస్తూ పని ప్రారంభిస్తామన్నారు. కాని అన్ని జిల్లాలలో కరువు పనులు చాలించారు అని మాకు వచ్చిన రిపోర్ట్సు. చాలించకుండా రెండు కంటిన్యూ చేస్తామని మంత్రిగారు చెప్పటంలేదు. ఆ విధముగా చెబుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, కరువు పనులకు కేంద్ర ప్రభుత్వ సహాయం ఉంది. మనం నిర్ణయించి వారగా వేసిన డబ్బు కొంత ఉంటుంది. అది ఖర్చు పెడుతున్నాము. తరువాత ఏదయినా మిగిలిపోయిన పనులు ఉంటే సాధారణ ఖర్చు లోంచి దానిని పూర్తి చేసుకొనడానికి ప్రయత్నం చేయాలి. అదీకాక ప్రభుత్వం ఏదయినా చూడవలసిఉంటే తప్పనిసరిగా చూస్తాము.

శ్రీ ఆర్. మహానంద :—రిపోర్ట్సు కావాలంటున్నారు. మంత్రిగారు స్వయముగా చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలను తనిఖీ చేయడం, అధికారులను అనధికారులను కలిసి మాట్లాడడం జరిగింది. కంటితో చూసినప్పటికి కలెక్టర్సు దగ్గరనుంచి రిపోర్ట్సు వచ్చిన తరువాతనే చర్య తీసుకుంటున్నారేమిటి?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు చూసినా ఎవరు చూడనప్పటికి కరణం దగ్గరనుంచి, కలెక్టరుదగ్గరనుంచి రిపోర్ట్సు వస్తేనే ఏదయినా ఉన్నట్లు. అందువల్ల ఆ రిపోర్ట్సుకూడా పంపుతున్నారు. దాని ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ కె. మునుస్వామి :— గౌరవ రెవిన్యూ మంత్రిగారిని, మన సభాధ్యక్షులను, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని మూడు వరాలు అడుగుతున్నాను. కరువు ఉందని సుస్పష్టంగా తెలుసును. అనేక రకాలుగా బాధపడుతున్నారు. రెవిన్యూ ఆఫీషియల్సు శిస్తు కలెక్షన్సు కోసం బాధపెడుతున్నారు. పిచాటూరు, అరణియారు ప్రాజక్టులలో త్రాగడానికి నీళ్లులేని స్థితిలోకి వచ్చాం. పంచాయతీ బోర్డులకు పీపాలద్వారా నీటి సరఫరా చేసి దాహం తీర్చండి. రెండవది ఫుడ్‌జోన్సు గుంటూరు, నెల్లూరు పెట్టారు. అక్కడ చిత్తూరు వేరుచేశారు. నెల్లూరు తాలూకా, సత్యవేడు తాలూకా దగ్గరదగ్గరగా ఉన్నాయి. నెల్లూరు తాలూకానుంచి సత్యవేడు తాలూకాకు బ్రోకెన్ రైస్, రైస్ సప్లయిచేసే విధానం ఏర్పాటు చేయడం....

మిస్టర్ స్పీకర్ :—సభాధ్యక్షులను కోరే వరం ఒకటే. సప్లిమెంటరీ క్వశ్చన్సుకి అవకాశం యివ్వవలెనని. లేకపోతే మాట్లాడడానికి అవకాశం యివ్వమని వరాలు తప్ప వేరేవరాలు ఉండవు.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, త్రాగుడు నీటి బావులు విషయంలో చిక్కు ఉంది. వీరు సర్కారు జిల్లాలను దృష్టిలో పెట్టుకుని స్కీమ్సు తయారు చేసినట్లు ఉంది. కేటగరీ వన్ 200 జనాభా ఉండే గ్రామాలకు ప్రిఫరెన్సు అన్నారు. మా రాయలసీమ లో 50, 60. 70, 90, 100 ఉండే గ్రామాలు చాలా అరుదు. ఈ విధానంక్రింద బావులు రావడం కష్టం. దానిని సరిదిద్దాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది. దానిని గమనించకుండా పోలేదు. గౌరవ సభ్యులకు తెలుసును. ఒక సమితిలో 40 పంచాయతులు ఉంటే 500 బావులపైన ఉండే సమితులు ఉన్నాయి. రాయలసీమలో గ్రామం అంటే 30 గడప ఉండే సంగతి ప్రభుత్వానికి తెలుసును. ఆ రకంగా తోడ్పడడం జరుగుతుంది.

శ్రీ బి. పీరారెడ్డి (బద్వేలు) :—అధ్యక్షా, మంత్రిగారు రాయలసీమ జిల్లాలకు రిగ్సు సప్లయి చేస్తామన్నారు. కడప జిల్లాకు యింతకు ముందు 4 రిగ్సు యివ్వవలసిందని కోరాము. అక్కడ 4 రిగ్సు యిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇవ్వగలం.

శ్రీ బి నిరంజనరావు :—తిమ్మారెడ్డిగారు రెవిన్యూ మంత్రి ఐన తరువాత అంతకు ముందుకంటె కలెక్టర్లను గురించి అధికంగా పొగడుతున్నారు. అది కర్ణకఠోరంగా ఉంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నిష్కారణంగా అట్లా అంటున్నారు. కలెక్టరుగారు రిపోర్టు యివ్వకుండా చేయడం విషయం చెబితే పొగడడం అనుకుంటే ఎట్లా ?

## WRITTEN ANSWERS TO QUESTIONS

### DIVERSION OF DRAIN AND WASTAGE INTO MUSI RIVER

194—

*220 (6149) Q.—Sri Badrivishal Pitti :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government are aware of the fact that the Defence Forces and diverting the d ain and wastage into the Musi river near Gandipeta and;

(b) if so, is it not a threat to the health of the public of Nandimuslaiguda, Athapur and Carvan who depend on the river water for drinking purposes ?

A :—

(a) and (b): The residents of Attapur only are dependents upon the river water of Musi. The residents of Nandi Muslaiguda drink well water and that of Karwan drink tap water. The Government and also the Commissioner, Municipal Corporation of Hyderabad have addressed the Military authorities to put an end to this unhealthy practice of letting out the sullage water into Musi river.

TRAINING TO LECTURERS BY PATEL CHEST INSTITUTE. NEW DELHI

197—

* 716 (1489) Q.—Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government are aware that Dr. D.M. Sivapuri, Assistant Director, Patel Chest Institute, New Delhi has invented a new remedy for Asthama and invited consultants and lecturers of Medical Colleges for undergoing training (See Indian Express 6-5-1968); if so, whether out Government have deputed any one; and

(b) if not, whether the Government will consider the proposal now ?

A:—

(a) No invitation has been received from the Patel Chest Institute, New Delhi. None of the Medical Officers of this State has asked for deputation.

(b) Does not arise.

YELLAREDDY GOVERNMENT HOSPITAL

168—

* 624 (6980) Q.—Smt. J. Eswari Bai :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the date of construction of the Government Hospital, building at Yellareddy taluk proper and whether the accommodation is sufficient to meet the growing needs of the population; and

(b) whether there is any proposal to extend the building and the bed strength ?

A:—

(a) The Hospital building was constructed in 19?9. The Accommadation is not sufficient to meet the growing needs of the population.

(b) A proposal for construction of 23 bedded ward was deferred for better times due to paucity of funds.

RESERVE FUND OF ELECTRICTY BOARD

199—

* 211 (4510) Q·—Sri Dhanenkula Narasimham :—Will the hon. Minister for Power be pleased to state :

(a) the amount of reserve fund now with the Electricity Board; and

(b) whether the Board has spent it; and

(c) if so, for what purpose ?

A :—

The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) According to the Balance Sheet of the Andhra Pradesh State Electricity Board as on 31st March, 1968 an amount of Rs 4.29 crores has been indicated towards General Reserve. The provision for General Reserve has been made only to conform to the form prescribed for presentation of Annual Accounts. A loss of Rs. 22.50 crores has also been indicated on the Assets side of the Balance Sheet under the head 'Net Revenue and Appropriation Account". The amount appearing under General Reserve therefore is not available as funds that can be spent.

(b) and (c) Do not arise.

ELECTRIC CHARGES FROM AGRICULTURISTS

200—

* 515 (2516) Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Power be pleased to state :

Is there any proposal before the Government to collect the electric charges from agriculturists once in four months in our State as is being done in Madras State in view of the non-assured income to ryots every month ?

A:—

No, Sir.

WAGES OF SINGARENI COLLERIES CO.,

201—

* 400 (1615) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether the Singareni Collieries Co., Ltd., is implementing the Wage Board proposals recommended by the Central Government in regard of wages ;

(b) if so, what are the recommendations of the Wage Board, that have been implemented till now; and

(c) whether these proposals of the Wage Board, are binding on the Singareni Collieries Company Ltd.,

A:—

(a) Yes, Sir.

(b) All the recommendations of the Wage Board for Coal Mining Industry except the one relating to the payment of variable Dearness Allowance have been implemented by the management.

(c) No, Sir.

SUSPENSION OF WORKERS IN AJAM JAHI MILLS

202—

* 1004 (1528-V) Q.—Sarvasri P. Subbayya and N. Raghava Reddy :—Will the hon. Minister for Labour be pleased to state ;

(a) whether it is a fact that 27 workers in Azam Jahi Mills' Warangal were suspended from duty from 27-11-1968 ;

(b) if so, the reasons therefor ; and

(c) the action taken by the Commissioner of Labour so far in this regard ?

A :—

(a) 23 and not 27 workers were suspended by the Ajam Jahi Mills, Warangal on 27-11-1968.

(b) These 23 workmen were suspended for their refusal to work overtime when asked to on 27-11-1968. Moreover, it is alleged that the workmen in Frames Department of the Mills were adopting go-slow for some time ;

(c) Suspension pending enquiry does not constitute an industrial dispute. No action was therefore taken. The workers have also not approached the Labour Department in this regard so far.

### DEFORESTATION OF CHATTU THANDA

203

*696 (1259) Q.—Sri P. Subbaiah :—Will the hon. Minister for Forests be pleased to state :

(a) whether the State Government ordered for deforestation o Chattu Thanda, Markapur Taluk, Kurnool Dist. ; and

(b) if so, were lands in the said forest area assigned to the sugalies of that thanda ?

A :—

(a) and (b) :—The Government in the year 1959 issued orders for disreservation of an area of 200 acres in Dornal Forest Range and for placing the same at the disposal of Revenue Department for assignment to sugalies of Chattu thanda, but these orders were cancelled by the Government in 1962, and no lands were actually disreserved and assigned to the Sugalis. The Sugalies are however being permitted to cultivate the lands to an extent of 200 Acres on an yearly lease basis.

### NEWS AGENCIES

204—

*22 (6111) Q. Smt. J. Eswari Bai :—Will the hon. Minister for Information and Public Relation be pleased to state :

(a) the number of news agencies functioning in our State at present and how many of them are given Government aid during 1967-68 and 1968-69 ;

(b) the names of agencies which are not given the aid ; and

(c) whether the aid to any new agencies have been withdrawn and if so the reasons therefor ?

A :—

(a) 1. The following news agencies are functioning in the State :

i. Press Trust of India.

ii. Associated News Service.

iii. United News of India.

iv. Deccan News Service

v. Bharat News Agency.

vi Hindustan Samachar.

vii. India News Feature Alliance.

viii. "Samachar Bharathi" is having only a representative at Hyderabad.

2. None of the news agencies is given any aid.

(b) and (c) Do not arise.

INDUSTRIAL CO-OPERATIVE BANKS

205—

*383 (1577) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether there are any proposals before the Government to start Industrial Co-operative Banks in our State :

(b) if so, when are they likely to be started : and

(c) the investment likely to be made in the proposed banks ?

A :—

(a) No, Sir.

(b) and (c) : Do not arise.

TIMBER CUTTING MACHINE TO GOLDSMITHS OF RAVIVALASA

206 —

* 1028 (2428-V) Q.—Sri M. Venkatarami Naidu :—Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether a timber cutting machine has been supplied to the Goldsmiths of Ravivalasa, Parvathipuram taluk, Srikakulam district with Government loan assistance ;

(b) the condition of that machine at present ;

(c) whether some other private merchant has requested for licence to establish a timber cutting machine at Veeraghattam which s at a distance of four miles from Ravivalsa : and

(d) whether licence has been sanctioned to him ?

A :—

(a) 17 displaced goldsmiths have been sanctioned a loan o Rs. 1,000 each during the year 1966-67. They have formed into ar Industrial Co-operative Society (Carpentry), with a share capital tc the extent of Rs. 17,000· The Society has purchased a Timbe cutting Machine and installed the same.

(b) The condition of the machine is good. It is also working for the last one month.

(c) M/s. Srinivasa Saw Mill, Veeraghattam has been registared under Small Scale Industry. The unit has applied for Band Saw Machine on Hire Purchase system and application has also been recommended to the National Small Industries Corporation, New Delhi. The machine is not yet supplied by N. S, I. C.

(d) The private unit has been registered as a small Scale Industrial Unit.

CONSTRUCTION OF A DAM TO KIRABUGEDDA

207—

* 454 (2036) Q.—Sri Ch. Mallikarjuna :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether there is any proposal to construct a dam to Kirabugedda in Sarabhavaram part of Yellavaram taluk, East Godavari district , if so, the height of the dam ;

(b) whether the Government are aware of the fact that in case the heigh of the dam is raised to five more feet, an additional extent of two thousand acres of land can be brought under cultivattion and second crop also can be raised in the entire area;

(c) whether the Government propose to reinvestigate the proposed dam and take steps to dig three canals from Kirabandam to Damalapalem and to supply water to the lands; and

(d) whether the Government propose to construct a dam to the Gedda near Pathikindra and snpply water to the lands in Labbarthi and Nellibatta villages?

A :—

(a) The hon. Member is presumbly referring to Maderu river as Kirabugedda, if so, the answer is in the affirmative. The height of the anicut is 4 ft. 6 inches.

(b) Though the height of the anicut is increased, it will not bring in any extra ayacut.

(c) No, Sir.

(d( Yes, Sir.

REPAIRS TO CHOUTA VENKATAMMA TANK

208—

* 311 (7539) Q.—Sri N. Raghava Reddy :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that an amount of Rs. 10,000 was sanctioned second time towards the repairs of Chouta Venkatamma tank Dandempalli in Nalgonda taluk within a few months after the completion of the work previously sanctioned and spent Rs. 10,000;

(b) if so, the reasons for the same;

(c) the extent of the ayacut under the said tank; and

(d) whether the expenditure incurred on the said tank is remunerative?

A:—

(a) No, Sir.

(b) Does not arise.

(c) 102 acres and 25 guntas.

(d) The repairs carried out are of emergent nature purely meant to safeguard the tank and avert damages.

EXPORT OF MICA

209—

* 412 (1707) Q.—Sri T. C. Rajan:—Will the hon. Minister for Commerce be pleased to state:

(a) whether it is a fact that the production and export of Mica from Andhra Pradesh show down-ward trend; and

(b) if so, the reasons thereof?

A:—

(a) and (b) Yes, Sir. Most of the mines are not productive. Working of Mica mines involve huge expenditure, for the installation of modern machinery and appointment of technics personnel and skilied labour. Further, on account of the strict implementation of the provisions of the Metalliferrous Regulation Act, some of the mine owners have stopped mining operations. Though several enterpreneurs get fresh mining leases, their enthusiasm in the industry is lessening as the mica mining is associated with great risk due to the uncertainty of the occurrence and production of mica. In view of the above facts, several people who enter the industry fresh are not sticking on to it.

The export of mica from Andhra Pradesh shows down-ward trend due to increasing cases of production, working out greater depths, growing costs of equipment and wages and rigid tax policies. Further, release of stock pole by United States of America and finding of substitutes have affected export adversely.

EXPORT OF ROSE FLOWERS

210—

* 465 (2087) Q.—Sri P. O. Satyanarayana Raju:—Will the hon. Minister for Commerce be pleased to state:

(a) whether there are any proposals to export Rose flowers from our State to Foreign Countries ; and

(b) if so whether any survey has been made to see the potentiality ?

A :—

(a) and (b) No, Sir. Rose Flowers cannot be exported because of their perishability, so no survey has been made.

## ANNOUNCEMENT

*re* : CONSTITUTION OF THE COMMITTEE ON GOVERNMENT ASSURANCES

Mr. Speaker :— Under Rule 202-B of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following members to the Committee on Government Assurances for a period of one year.

Sri Kamaluddin Ahmed.

Sri P. Laxman Rao.

Sri Chinta Ramachandra Reddy.

Sri T. C. Rajan.

Sri G. Bhoopathi.

Sri D. Venkatesam.

Sri G. Siviah.

Under Rule 202-C of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate Sri Kamaluddin Ahmed as the Chairman of the Committee on Government Assurances.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (SECOND AMENDMENT) BILL, 1969.

Mr. Speaker :— I now call upon the Chief Minister to move the Motion for leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1969.

Sri K. Brahmananda Reddy :— Sir, I beg to move:

"That leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1969, be granted."

Mr. Speaker :— Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1969, be granted."

The motion was adopted.

## BUSINESS OF THE HOUSE

Sri C. V. K. Rao :— Sir, I have given notice of a Privilege Motion which reads as follows:

"On 14-8-69 when the joint session of the State Legislature was being held just as the Governor was delivering his Address certain....

Mr. Speaker :— Mr. Rao, I do not want to be reminded at all. This is the second or third time you are reminding. If the ruling is ready to be announced on the floor of the House, I would have given. The ruling is not yet ready. As soon as it is ready, I will announce it. Why are you anxious about it?

Sri C. V. K. Rao:— If it is delayed, it will become infructuous But I must take care of the notice that I have given. I thought the ruling was ready. If there is delay, my motion will become infructuous and the importance of it will be lost. It is only intended to create a harmonious atmosphere in the State.

Mr Speaker :— If that is so, I would have given my ruling the very next day.

Sri C. V. K. Rao :— Very well. It is important. I think you have concealed it. Please pardon me for saying so.

Mr. Speaker :— That is what you think. I do not make any distinction between one member and another. I consider everything as equally important or equally not important. Leave it to me, I will announce it at the appropriate time.

శ్రీ టి. యస్. మూర్తి :—ఒక ముఖ్యమైన విషయం తమ దృష్టికి తేవాలనుకుంటున్నాను. ఈ మధ్య పార్టీలలో విభాగలైన తరువాత ప్రతిపక్ష పార్టీగా నిర్ణయించడానికి తగిన సంఖ్య ఏ పార్టీకి లేనందువల్ల ప్రతిపక్ష నాయకులుగా ఎవరు ఉండాలనేది సమస్యగా ఉంది. ఈ కారణంగా ఎవరు డిబేటు ఇనిషియేట్ చేయాలి. ఎవరు ఎండ్ చేయాలి అనే విషయాలలో సందేహం వస్తోంది. కౌన్సిలులో చేస్తున్నట్లుగా ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉందా ? ఈ విషయంలో తమ సలహాలు కాని రూలింగ్‌కాని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—ఇతర పార్టీల పరిస్థితి ఎట్లా ఉన్నా, సమస్యంమీద తగినంత వ్యవధి దొరకకపోవడం మాకు ఇబ్బందిగా ఉంది. మాకు మరింత అవకాశం స్పీకరుగారు కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు (చెన్నూరు) :—ఇక్కడ మునిసిపల్ కార్పొరేషనులోని 17 మంది కౌన్సిలర్లు హోం మినిష్టరుగారికి అప్లికేషను ఇస్తూ తమరికికూడా కాపీ ఇచ్చారు. కార్పొరేషను మేయరు ఎన్నిక 28వ తారీఖున జరుగనున్నది. కౌన్సిలర్లు ఇంటిగ్రేషనిస్టులు, సపరేటిస్టులుగా విడివిడిన సంగతి తమకు తెలుసు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలో పాల్గొనకుండా చేయడానికి అనేకమంది సపరేటిస్టు కౌన్సిలర్లను ప్రభుత్వం అరెస్టు చేశారు. ఈ అప్లికేషనులో ఏమి కోరారంటే 28వ తారీఖున జరుగబోయే ఎన్నికకు వోట్లు బాలెటు పద్ధతిలేదు కనుక అరెస్టు ఐన వారిని తీసుకు వెళ్లి వోట్లు చేయించడానికి అవకాశం కలిగించాలని మనవిచేసుకున్నారు. ఈ విషయమై

తమరు ఏదైనా ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. కాళ్ల రెక్కలు విరగగొట్టి డెమాక్రసీ అంటే కాదు కదా. What is the ruling you want me to give, Mr· Murthy ?

శ్రీ టి. సి. రాజన్ :—గౌరవ సభ్యులు మూర్తిగారు ఈ విషయం చర్చకు తెచ్చారు. ఇక్కడ స్వతంత్ర పార్టీ తరఫున 23 మంది సభ్యులున్నా మా పార్టీతో అసోసియేట్ ఐన సభ్యులు నలుగురున్నారు. మొత్తం 27 మంది ఉన్నాం. మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించకపోయినా, ఎక్కువమంది సభ్యులుగల ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తున్నారు. పార్లమెంటులోకూడా ఇదే పరిస్థితి ఉన్నది. చర్చ ప్రారంభించడం, ముగించడం స్వతంత్ర పార్టీ వారికే అక్కడకూడా అవకాశం ఇస్తున్నారు. అధిక సంఖ్యాకులుగల గ్రూప్‌గానైనా గుర్తించడం అవసరం. ఇదివరకు ఉన్న సాంప్రదాయాన్ని గౌరవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ప్రతిపక్ష నాయకులు కూర్చుని ఒక అభిప్రాయానికివస్తే తమరు సులభంగా నిర్ణయించవచ్చును. ప్రతిపక్ష పార్టీల నాయకులు కూర్చుని ఒక అభిప్రాయానికివచ్చి సలహా ఇస్తే తమరికి తేలికగా ఉంటుంది. అవకాశం కలిగించాలని కోరుతున్నాను.

Mr Speaker :— In this House, there are members who represent as many as about 6 or 7 All-India recognised parties: Swatantra, C.P.I., C.P.I· (M), Jana Sangh, Republican Party, Socialist Party– I think these are the parties None of these parties has got sufficient number of members to be recognised as an official opposition party. Some members who got themselves elected as Independents formed themselves into a group and gave it some name Jana Congress or P.D.P., etc. Even then, inspite of their grouping, that particular party has not sufficient number of members to be recognised not even as an official opposition group. Now, this Swatantra party, Jana Congress formed themselves into a group and they wanted their party named as Democratic Front to be recognised as Opposition Party. I did not recognise it as Opposition Party; it was recognised only as an Opposition Group in the beginning. Then I said : "Accordingly, the Democratic Front shall function as the main Opposition Group inside the House and be eligible to all the facilities allowed to the main Opposition Party", because that Group had the largest number of members in the Opposition. Now again that has broken up, and I do not know if after sometime it may still further break up, or some others might even join it.

శ్రీ సి. వి. కె. రావు :— మా పార్టీ ఉన్నది.

Mr. Speaker :— You belong to one party yourself. I only consider you as an Opposition Individual.

## PRESENTATION OF THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1969–70.

Mr. Speaker :—Now it is time for the Budget to be presented. I will consider this point later. Now Sri Vijayabhaskara Reddy will please present the Budget for the year 1969-70. Please have the copies of the Speech distributed.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— అధ్యక్షా, 1969-70 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ పూర్తి బడ్జెటును నివేదిస్తున్నాను.

గడచిన సమావేశంలో "ఓట్ ఆన్ అక్కౌంటు" ను ప్రతిపాదించినప్పుడు, ఆర్థిక సంఘపు తీర్పు ఈ బడ్జెటు సమర్పణకుముందు లభ్యం కాగలదని, ప్రణాళిక యొక్క పరిమాణాన్ని నిశ్చయించటానికి వీలవుతుందని అనుకున్నాం. అలాగే, ఉభయప్రాంతాలమధ్య రాబడిని, ఖర్చును కేటాయించే సూత్రాలనుకూడా ఈలోపు రూపొందించడం జరుగుతుందని కూడా ఆశించాం. కాని దురదృష్టవశాత్తు, ఈ ఆశలు నెరవేరలేదు. కాబట్టి 1968-69 తొలి లెక్కల దృష్ట్యానూ, రాబడి, ఖర్చుల ఇటీవలి అంచనాల దృష్ట్యానూ, బడ్జెటులో అంచనాల సవరణలతో మనం తృప్తి చెందవలసిన పరిస్థితిలో ఉన్నాం. 'ఓట్ ఆన్ ఆకౌంట్' క్రింద జరిగిన ఖర్చును గురించిన విడివిడి ప్రతిపాదనలను గౌరవసభ్యులు చర్చించటానికి ఇప్పుడు అవకాశం వచ్చింది.

## ఆర్థిక ధోరణుల సమీక్ష

1968-69 లో వ్యవసాయరంగం అనేక విధాల దెబ్బతిన్నది. ఆ వ్యవసాయ సంవత్సరపు మొదటి మూడు నెలల్లో వర్షాలు పడకపోవటం వలన రాష్ట్రంలోని విస్తార ప్రాంతాల్లో ఖరీఫ్ విత్తనాలు వేయటం, నాట్లు వేయటం దెబ్బతిన్నాయి. ఇక చిన్నరకం, మధ్యరకం నీటిసాగు వసతులు 1968 ఆగస్టు మాసాంతంవరకూ ఇంచు మించు ఎండిపోయి వున్నాయి. మరి 1968 అక్టోబరు, నవంబరు నెలల్లో తీవ్రమైన తుఫానులకు రాష్ట్రం గురైంది. ఇందుమూలంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో నాట్లు దెబ్బతిన్నాయి. పొలాల్లో పైర్లూ నష్టపడినై. 1969 మే నెలలో, కనీవినీ ఎరుగని తుఫాను దాపరించింది. దీని మూలంగా విస్తారంగా ప్రాణ నష్టం. ఆస్తి నష్టం జరిగినై. 5 లక్షల ఎకరాలకు పైగా పైర్లు నాశనమయినై, పూర్తిగా దెబ్బతిన్నాయి. 1968-69 లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల మూలంగా, ఆహార ధాన్యాల ఉత్పత్తి 1967-68 తో పోలిస్తే 15.04 లక్షల టన్నులు తగ్గింది—తుది అంచనాల ప్రకారం. బియ్యపు ఉత్పత్తి, 1967-68 తో పోలిస్తే, 27.3 శాతం తగ్గింది.

వివిధశాఖల కార్యక్రమాలను గురించి ఇప్పుడు క్లుప్తంగా సమీక్షిస్తాను.

## వ్యవసాయం

అధిక దిగుబడి రకాల కార్యక్రమాల వేగం హెచ్చింది. ఈ కార్యక్రమాన్ని ఏటా అదనంగా 10 లక్షల ఎకరాలకు వ్యాప్తి చేయాలని అనుకుంటున్నాం. రాబీ తరుణంలో, తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో, పి. 216 యఫ్. పత్తిని, లంకపత్తిని ప్రవేశపెట్టటానికి, నీటిసాగువున్న పత్తి ప్రాంతాల్లో ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించాలని అనుకుంటున్నాం. చీడలు, తెగళ్ళను, అదుపులో పెట్టే చర్యలను తీవ్రతరం

చేయటానికిగాను, ప్రతి జిల్లాకు మథొక సంచార రక్షణదళాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఉద్దేశిస్తున్నాం.

## సహకారం

1968 లో ఏప్రిల్–నవంబరు నెలలమధ్య సహకార కేంద్ర బ్యాంకులు రూ. 25.18 కోట్లను మంజూరుచేసినై. మరి పూర్వపు సంవత్సరకాలంలో ఇచ్చిన మొత్తం అడ్వాన్సులన్నీ కలిపి రూ. 19.47 కోట్లు మాత్రమే. సహకార భూమి తనఖా బ్యాంకులు అప్పులిచ్చే కార్యక్రమం మొత్తంమీద 1967–68 లోని రూ. 11.44 కోట్ల నుంచి 1968–69 లో రూ. 17.31 కోట్లకు పెరిగింది.

భూమి అభివృద్ధికిగాను, ఇప్పటివరకు 66 ప్రాంతాభివృద్ధి పథకాలు రూపొందించబడినాయి. వీటి విషయంలో, 245 లక్షల ఎకరాల అభివృద్ధికి గాను భూమి తనఖా బ్యాంకులు రూ. 33.93 కోట్ల మేరకు సహాయం చేయగలవు. ఇందులో 90 శాతాన్ని సమకూర్చగల అగ్రికల్చరల్ రి–ఫైనాన్స్ కార్పొరేషన్ ఇప్పటికి 38 పథకాలను మంజూరు చేసింది. రూ. 14.41 కోట్ల వినియోగం ఉంటుంది. 1969–70 సంవత్సరంలో భూమి తనఖా బ్యాంకులు 2.20 లక్షల ఎకరాల అభివృద్ధికిగాను రూ. 25 కోట్లను అప్పుల క్రింద ఇస్తాయి. ఇందులో రూ. 15 కోట్లు మామూలు అభివృద్ధి పథకాలపై ఖర్చు అవుతుంది. ప్రాంతాభివృద్ధి పథకాలపై రూ. 7.50 కోట్లు, ఆయకట్టు అభివృద్ధి పథకాలపై రూ. 2.50 కోట్లు ఖర్చు అవుతాయి.

ధరలను అదుపులో పెట్టేందుకై, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఎన్నో కార్యక్రమాలను ప్రారంభించింది. నగరాల్లో, బస్తీల్లో, బస్తీ ప్రాంతాల్లో వినియోగదార్ల సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినై. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోనూ, విశాఖపట్నంలో, కర్నూలులో సూపర్ బజార్లు ఏర్పాటు చేయబడినాయి. ఇంకా గుంటూరు, రాజమండ్రి, వరంగల్, కాకినాడ నగరాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. రాష్ట్రంలో 27 సహకార కేంద్ర స్టోర్సు పనిచేస్తున్నాయి. ఇవి, సూపర్ బజార్లు కలిపి పాలుకు మొత్తం సుమారు రూ. 460 లక్షల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి.

1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1–8–1964 న అమలులోకి వచ్చింది. మిగతా అంశాలతోపాటు దిగువ పేర్కొన్న అంశాలను పొందు పరచేందుకుగాను పై చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం భావిస్తోంది :

1) ఎవరూ కూడా సహకార సంఘాల రెండు నిర్వాహక సంఘాలలోకన్న ఎక్కువ సంఘాలలో సభ్యుడుగా ఉండకూడదు. వీటిలో ఒకటి మాత్రం 'ఓపన్ సొసైటీ' గా వుండాలి.

2) ఎవరూ కూడా ఏ సహకార సంఘ నిర్వాహక సంఘంలో వరుసగా రెండు దఫాలకన్న ఎక్కువగా సభ్యుడుగా ఉండకూడదు.

3) ప్రతి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అప్పుగా పొందే మొత్తంలో 90 శాతం చిన్న రైతాంగానికి తక్కువ గడువు అప్పుల కింద పంపిణీ చేయాలి. పైరు తరుణంలో, ఏ సభ్యునికిచ్చే తక్కువ గడువు అప్పు అయినా రూ. 1,500 కు మించకూడదు.

ఈ సవరణ బిల్లులోనే సహకార బాకీలను వసూలు చేసే పద్ధతిని సులభం చేయాలని, 1961 డిపాజిట్టు ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టపు నిబంధనలను సహకార సంఘాలకు వర్తింపచేయాలని ప్రతిపాదించబడింది.

## పశుగణ పోషణ

రాష్ట్రంలో సంకరజాతి అభివృద్ధి కార్యక్రమాన్ని బలపరచేందుకై లింకన్‌షైర్ రైతులు రూ. 5 లక్షలు ఖరీదు చేసే 10 మేలుజాతి రకం జెర్సీ ఆబోతులను ఉచితంగా యిచ్చారు. గన్నవరంవద్ద బేకన్‌ఫాక్టరి పూర్తి అయింది. ఇప్పుడు ప్రయోగాత్మక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

## విద్య

1969-70 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చే రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సును ప్రవేశపెట్టటం :

విద్యా (కొఠారి) సంఘం సిఫార్సు చేసిన కొత్త సెకండరీ విద్యా విధానం 1964-65 విద్యా సంవత్సరంనుంచే అమలులోకి వచ్చింది. సమీకృతమైన పాఠ్యావళిని తయారుచేసి, ఆ సంవత్సరపు ఆరవ తరగతి నుంచి ప్రవేశపెట్టటం జరిగింది. కొత్త విధానం కిందకు వచ్చిన మొదటి విద్యార్థి బృందం 1968-69 లో 10 వ తరగతి పూర్తి చేశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సులో చేరుతారు. ఇప్పటి ఒక సంవత్సరపు పి.యు.సి. రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సులో మొదటి సంవత్సరం 1969-70 లో సమంగా, అనగా ఒక దానితో ఒకటి సమకాలంలో నడుస్తాయి. 1970-71 నుంచి ఒక సంవత్సరపు పి. యు. సి. ఉండదు. జూనియర్ కళాశాలలుగా మారటానికి అనుమతింపబడనట్టి ఉన్నత సెకండరీ పాఠశాలలు, బహుళార్థ సాధక పాఠశాలలు అన్నీకూడా 1969-70 నుంచి హైస్కూళ్ళుగా ఏర్పాటు అవుతాయి.

కొత్త విద్యావిధానపు కొన్ని అంశాలకు సంబంధించి, ఇంటర్మీడియట్ విద్యకు గాను ప్రత్యేకంగా ఒక సంస్థ ఏర్పాటు చేయబడింది. ఈ రెండేళ్ళ కోర్సు పాఠ్యావళి అప్పుడే తయారు చేయబడింది.

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్‌తో జరిపిన సంప్రదింపుల ఫలితంగానూ, విశ్వవిద్యాలయాల పరిశీలన సంఘాల నివేదికలను చూసిన తర్వాత, ప్రభుత్వం కొన్ని పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చటానికి నిశ్చయించింది. 1969-70 నుంచి రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సును ప్రవేశపెట్టుతున్నందువలన, తమ ఇప్పటి కళాశాలల్లో కూడా ఒకటి, రెండు విభాగాలను ఏర్పాటు చేయవలసిందిగా విశ్వవిద్యాలయాలను కోరటమైంది.

జూనియర్ కళాశాలల్లో 1969–70 నుంచి బోధనాభాషగా తెలుగును ప్రవేశ పెట్టుతూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. వృత్తి కళాశాలల్లోనూ, పట్టభద్రానంతర విద్యలోనూ కొంతకాలం వరకూ ఆంగ్లభాష బోధనాభాషగా ఉంటూనే వుంటుంది. జూనియర్ కళాశాల లన్నింటిలోనూ తెలుగే బోధనాభాషగా వుంటుంది. ఇప్పటి డిగ్రీ కళాశాలల్లో, ఆంగ్లభాషతోపాటు తెలుగు బోధనభాషలో కనీసం ఒక విభాగమైనా వుంటుంది-క్రమంగా డిగ్రీ స్థాయిలో కూడా తెలుగు బోధనాభాషగా ప్రవేశ పెట్టబడుతుంది కాబట్టి, ఏ కళాశాల అయినా మరే ఇతర బోధనాభాషను ప్రవేశ పెట్టాలన్నా, ముందుగా ప్రభుత్వ అనుమతిని పొందాలి. కొన్ని నిర్దిష్ట సంస్థల్లో, ఇంటర్మీడియట్ స్థాయిలో ఉర్దూను బోధనాభాషగా ప్రవేశ పెట్టాలనే ప్రతిపాదన కూడా ఒకటి వుంది.

ఉపాధ్యాయుల విషయంలో, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషనూ, కేంద్ర ప్రభుత్వమూ సిఫార్సు చేసిన జీతాలను, సవరించిన జీతాల స్కేళ్ళను రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులకు 1-4-1966 నుంచి వర్తింప జేయాలని ప్రభుత్వం ఇటీవలనే నిశ్చయించింది. పాఠశాలల ఉపాధ్యాయుల విషయంలో విద్యా (కొఠారి) సంఘం చేసిన సిఫార్సులను అమలుజరిపే విషయంలో అదనంగా ఆర్థిక సహాయం అవసరం అని ప్రభుత్వం అయిదవ ఆర్థిక సంఘానికి నచ్చేట్లుగా ప్రతిపాదించింది. రాష్ట్రపతికి నివేదింపబడిన తుది తీర్పులో, ఆర్థిక సంఘం దీనికి కానున్న ఖర్చును దృష్టిలో పెట్టుకొందని ఆశిస్తున్నాం ఈ సంఘపు తుది తీర్పు ప్రకటింపబడిన తర్వాత ఈ విషయంలో నిర్ణయానికి రాగలం.

## నీటిసాగు

**నాగార్జునసాగర్ ప్రాజెక్టు :**

నాగార్జునసాగర్ ఆనకట్ట పని పూర్తి అవుతున్నట్లే. రాతి ఆనకట్ట నిర్మాణమూ రోడ్డువంతెన 26 స్పాన్సును కాంక్రీట్ చేయటం పూర్తి అయినాయి. హాయిస్టు వంతెన పియర్లు కట్టేపని, గాంట్రీకేసు ఏర్పాటు వగైరా నిర్మాణాల పని చురుగ్గా సాగుతోంది.

నాగార్జునసాగర్ కాల్వల పని కూడా బాగా కొనసాగుతోంది. 1968–69లో ఒక లక్ష ఎకరాల నీటి సాగుకు కావలసిన ఏర్పాట్లు చేయబడినై —అంటే మొత్తం 7.5 లక్షల ఎకరాలకు అన్నమాట.

ఈ ప్రాజెక్టుకుగాను 1969 మార్చి 31 వ తేదీ వరకు అయిన ఖర్చు రూ. 146.68 కోట్లు. 1969-70 లో ఖర్చుకు చేసిన కేటాయింపు రూ. 10.4 కోట్లు. ఇందులో రూ. 1.4 కోట్లు ఆనకట్టకు, కుడి కాల్వలకు రూ. 3.5 కోట్లు. ఎడమ కాల్వలకు రూ. 5.5 కోట్లు. 1969 నవంబరుకు అదనంగా 2 లక్షల ఎకరాలకు నీటిసాగు వసతులు యేర్పాటు కావచ్చు—అంటే మొత్తం 9.5 లక్షల ఎకరాల మేరకు అన్నమాట.

**పోచంపాడు ప్రాజెక్టు :**

పోచంపాడు ఆనకట్ట, కాల్వల పని బాగా చురుగ్గా సాగుతోంది.

పోచంపాడు ప్రాజెక్టు కయిన ఖర్చు ప్రారంభం నుంచి 1969 మార్చి 31 వ తేదీ వరకు రూ. 11 కోట్లు. 1969-70 లో ఈ ప్రాజెక్టు ఖర్చుకు కేటాయింప బడిన ధనం రూ. 6 కోట్లు. 1970 జూన్ కు 40 వేల ఎకరాల మేరకు నీటిసాగు వసతిని కల్పించేందుకై తగిన పనులకు పూర్తి చేయటానికిగాను, అదనంగా కేంద్ర సహాయాన్ని కోరాలని కూడా అనుకుంటున్నాం.

మిగతా పథకాలు :

పెద్దరకం, మధ్యరకం నీటిసాగు పథకాలకుగాను 1969-70 లో ప్రతిపాదించిన మొత్తం వినియోగం రూ. 947 లక్షలు. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలవ (రెండవదశ) విషయంలో, ఆంధ్ర ప్రాంతంలో రూ. 40 లక్షలు, తుంగభద్ర బోర్డు ప్రాంతంలోని పనుల నిమిత్తమై ఆంధ్ర వాటాకై రూ. 132 లక్షలు, మొత్తం రూ. 172 లక్షలు ఖర్చు పెట్టాలని వున్నది.

పథకాల పరిశీలనకుగాను రూ. 21.84 లక్షలు, వరద నివారణకు, మురుగు పారుదల, సముద్రపు కోత నివారణకు రూ. 5 లక్షలు, ఇంజనీరింగ్ పరిశోధనకు రూ. 5 లక్షలు బడ్జెటులో కేటాయించబడినై.

అదనంగా 61 వేల ఎకరాలకు నీటిసాగు కల్పించేందుకై. చిన్న నీటివనర్ల కార్యక్రమానికై 1969-70 లో రూ. 241 లక్షలు కేటాయించాలని ప్రతిపాదించ బడింది. ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకాల క్రింద చిన్న నీటి వనర్ల పనుల కోసం అయ్యే రూ. 31 లక్షలు కూడా ఇందులో చేర్చబడినై.

ప్రస్తుత సంవత్సరంలో, వంశధారా ప్రాజెక్టు మొదటి దశ విషయమై పని ప్రారంభించాలని వుంది. చాలా కాలంగా వంశధారా ప్రాజెక్టు పరిశీలనలో వుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో నిర్వహించాలని అనుకుంటున్నాం. గొట్టా జలాశయం ఎడమ వైపుకాలవ — పీటికి సంబంధించిన మొదటి దశకు చెందిన అంచనా తయారైంది. ఇకపని ప్రారంభం అవుతుంది. పరిశీలన పూర్తి అయాక, ప్రాజెక్టు రెండవదశ విషయమై ఆలోచనలు జరుగుతాయి.

వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ఉపయోగపడే పులివెందల పథకానికి ప్రాముఖ్యం ఇవ్వబడింది. అభివృద్ధి లెవీని ముందుగా వసూలు చేసే కార్యక్రమం ప్రారంభించబడింది. 1955 ఆంధ్రప్రదేశ్ నీటిసాగు (అభివృద్ధి విరాళం, ముందుగానే అభివృద్ధి విరాళం) చట్టం ప్రకారం వసూలు కావలసిన అడ్వాన్సు అభివృద్ధి లెవి మొదటి దఫా చెల్లింపులో అయిదింట మూడు వంతులు వసూలు కాగానే, పని మంజూరు అవుతుంది. పని ఈ సంవత్సరం ప్రారంభం అవుతుంది. గాజులదిన్నె ప్రాజెక్టు కోసంకూడా కేటాయింపు చేయబడింది. ఇది కూడా వెనుకబడిన ప్రాంతం లోనిది. ఈ మధ్యరకం ప్రాజెక్టు పని ఈ సంవత్సరం ప్రారంభం అవుతుంది.

ప్రస్తుతపు ధవళేశ్వరం ఆనకట్ట నూరేళ్ల క్రితం ఎప్పుడో కట్టినట్టిది. దానిస్థానే ఒక బ్యారేజ్‌ను నిర్మించవలసిన అవశ్యకత దృష్ట్యా, గోదావరి బ్యారేజ్‌కు ప్రాముఖ్యం హెచ్చింది. ఇంతకుముందు ప్రస్తావించిన చట్టాన్ని కనుగుణంగా, ఈ పథకాన్ని

గురించి కూడా ప్రకటన చేయటమైంది. అక్విప్సు అభివృద్ధి లెవీ మొదటి దఫాలో అయిదంట మూడు వంతులు మొత్తం వసూలు చేయబడింది. పథకం మంజూరు చేయబడింది. ప్రస్తుత సంవత్సరం పని ప్రారంభం అవుతుంది.

నిజాంసాగర్ జలాశయపు ఆయకట్టులో నీటిసాగుకు తగినంతగా నీరు లభించక పోవటంవలన, చాలా ఇబ్బందిగా వుంది. ప్రస్తుత సంవత్సరంలో నిజాంసాగర్ పంట కాలవలను మరమ్మతు చేయాలనే ప్రతిపాదన వుంది. ఇందుమూలంగా ప్రస్తుతపు ఆయకట్టుకు తగిన నీరు లభించగలదు.

సోమశిల ప్రాజెక్టు విషయంలో రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి పెన్నా డెల్టాకు మాత్రమేకాక, నెల్లూరు జిల్లాలోని కొత్త ప్రాంతాలకు కూడా ఇది ఉపయోగపడుతుంది. పథకానికి సంబంధించిన అంచనా తయారు అవుతోంది. ఇంతకు మునుపు ప్రస్తావించిన చట్టం ప్రకారం జరగవలసిన ప్రకటన, స్థానిక కార్యక్రమం ప్రస్తుత సంవత్సరం ప్రారంభించబడతాయి. ఈ వివిధ కార్యక్రమాలు పూర్తి అవగానే, పని మంజూరు కాబడుతుంది. 1970–71 లో ప్రాజెక్టు పని ప్రారంభం కావచ్చు.

ఆంధ్రప్రదేశ్ (కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతం) మురుగుసెస్సు చట్టం ప్రకారం రూ. 2 కోట్లు వసూలు కాగలవనే భావంతో, ఈ ప్రాంతాల్లో మురుగు పారుదల పథకాలకని 1969–70 లో ప్రస్తుతానికి రూ. 2 కోట్లు కేటాయించబడినై, కాని ఇటీవల తుఫాను మూలంగా, సెస్సు వసూలు మందగించింది. అయితే ఈ ఏడాది కొన్ని ముఖ్యమైన, అత్యవసరమైన మురుగు పారుదల పథకాలను కొన్నిటిని డెల్టా ప్రాంతంలో అమలు జరపటానికిగాను కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల వరకు ఋణ సహాయం చేయటానికి అంగీకరించింది.

విద్యుచ్ఛక్తి

రామగుండం థర్మల్ "బి'' స్టేషన్, కొత్తగూడెం 3 వ దశ, దిగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి పథకం పీటి వినియోగం ద్వారా అధికంగా 482.5 మి. వాట్లతో స్థాపితశక్తిని 4 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో పెంచాలని వుంది. 1968–69 అంతానికి అందుబాటులో వుండే ఉత్పాదకశక్తి 580.4 మి. వాట్లు (లాభసాటి కాని థర్మల్, డీసెల్, గ్యాస్ సెట్లు పోను. 645.5 మి. వాట్ల స్థాపితశక్తిస్థానే).

ప్రస్తుతం 430.5 మి. వాట్ల పరిమాణంలో ఉన్న అవసరాలు 4వ ప్రణాళిక ముగింపు నాటికి 1107 మి వాట్లకు పెరిగే అవకాశం వుంది.

గ్రామీణ విద్యుచ్ఛక్తికి ప్రభుత్వం ప్రాధాన్యం చూపుతూ వుండాలనే అనుకుంటోంది. 1969–70లో కొత్తగా 1107 గ్రామాలకు, 40 వేల వ్యవసాయ పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని సమకూర్చాలని వుంది.

శ్రీశైలం ప్రాజెక్టు :

7 నుంచి 10 బ్లాకుల్లో పునాదుల తవ్వకం పని పూర్తి అయింది. నది లోపల ఆనకట్ట పునాదులను పూడ్చేపని, రోడ్డు వంతెన నిర్మాణపు పని చురుగ్గా సాగుతున్నాయి.

ప్రారంభం నుంచి 1969 మార్చి నెలాఖరుకు ప్రాజెక్టుపైన అయిన మొత్తం ఖర్చు రూ. 22 కోట్లు. ఈ ప్రాజెక్టుకని 1969-70 లో రూ. 3.5 కోట్లు కేటాయించబడినై

## పరిశ్రమలు

రాష్ట్రమంతటా పారిశ్రామిక ప్రగతిని త్వరితం చేయటానికై, పరిశ్రమలను నెలకొల్పాలనుకొనేవారికి, చొరవకలవారికి వివిధ వసతులను, ప్రోత్సాహాన్ని కల్గించే సహాయాన్ని సమకూర్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందుమూలంగా రాష్ట్రంలో పరిశ్రమలకు పెట్టుబడి విస్తారంగా లభించగలదని ఆశించుదాం.

రాష్ట్రంలో ముఖ్యమైన కేంద్రరంగపు ప్రాజెక్టులను యేర్పాటు చేయటంద్వారా ప్రాంతీయ అసమానతను సరిదిద్దాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తూనే వుంది. విశాఖపట్నంలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పేందుకై అమెరికాలోని ఆక్సిడెంటల్ పెట్రోలియం కంపెనీకి కేంద్రప్రభుత్వం letter of intent ను జారీ చేసింది. మనకు బొగ్గు విస్తారంగా వుంది. బొగ్గు ఆధారంగా వుండే ఎరువుల కర్మాగారాన్ని యేర్పాటు చేయవలసిందిగా కూడా కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాం.

విశాఖపట్నంలో జింక్ స్మెల్టర్ (పారిశుద్ధ్య) కేంద్రాన్ని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం 1964 లో నిశ్చయించింది. అయితే పని మందకొడిగా సాగుతోంది. కేంద్రప్రభుత్వ సూచనప్రకారం, పోలిష్ సలహాదారులు హైదరాబాదు, విశాఖపట్నం వచ్చారు. రాష్ట్రప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రాజెక్టు నాల్గవ ప్రణాళికలో చేర్చబడుతుందని, విశాఖపట్నంలో ఏర్పాటు చేయటానికి పని ప్రారంభం కాగలదని ఆశిస్తున్నాం.

అయిదవ ఉక్కు కేంద్రాన్ని విశాఖపట్నంలో నెలకొల్పే విషయంలో త్వరిత నిర్ణయాన్ని తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తోంది కూడా — ఆంగ్లో- అమెరికన్ కాన్సోర్టియం సిఫార్సుల దృష్ట్యా.

రాష్ట్ర పబ్లిక్ రంగంలోని ఇండో-నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్స్ ప్రాజెక్టు పని స్థిరంగా సాగుతోంది. 1970 మార్చి, ఏప్రిలు నెలల్లో ఉత్పత్తి ప్రారంభం కావచ్చు. రాష్ట్ర పబ్లిక్ రంగపు రిపబ్లిక్ ఫోర్జి కంపెనీ ఉత్పత్తి ఇటీవల ప్రారంభమైంది.

చిన్న పరిశ్రమల రంగంలో, జిల్లా పారిశ్రామిక గోసులను, ఉద్యమాలను ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరిగినై. స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా, స్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ వగైరా ఆర్థిక సంస్థల సహకారంతో ఇవి జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాల ఫలితంగా ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థయే 1868-69లో రూ. 12 కోట్ల మేరకు అనేక పరిశ్రమలకు వర్కింగ్ కేపిటల్‌కుగాను అడ్వాన్సులను మంజూరు చేసింది. 1967-68 లో యిచ్చిన మొత్తం రూ. 6.67 కోట్లు మాత్రమే. ఇలాగే హైదరాబాద్ స్టేటు బ్యాంకు ప్రస్తుత సంవత్సరం రూ. 6.80 కోట్ల మేరకు అడ్వాన్సులను మంజూరు చేసింది-గత సంవత్సరపు మొత్తం రూ. 3.62 కోట్లు మాత్రమే.

విశాఖపట్నంలో పరిశ్రమలకు నీటి సప్లయి అధికం చేసేందుకై, ప్రభుత్వం పంపుగొట్టాలద్వారా గోదావరి నీటిని విశాఖపట్నానికి అందిచ్చే పథకపు పరిశీలనను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే దీనికి కొంత కాలం పట్టుతుంది కాగా విశాఖపట్నంలో నీటి సప్లయి పరిస్థితి వెంటనే అభివృద్ధి పరచవలసిన అవసరం వుంది. అందుకని మేహాద్రిగడ్డ జలాశయ పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

## వార్షిక ప్రణాళిక

మధ్యంతర బడ్జెటును నివేదించినప్పుడు, ముఖ్యమంత్రి మన నాల్గవ ప్రణాళిక స్వరూపం యింకా నిశ్చయించవలసివుంది అని అన్నారు. ఆ తరువాత ముసాయిదా నాల్గవ ప్రణాళికను 1969 ఏప్రిలులో జాతీయ అభివృద్ధి మండలివారు చర్చించారు. రాష్ట్రాల రంగానికి నిర్దేశించిన కేటాయింపు సరిపడగాలేదని, దాన్ని హెచ్చించాలని మొత్తంమీద అంగీకరించారు ఆర్థిక సంఘ నివేదిక ఆధారంగానూ, ప్రణాళికా కాలంలో అప్పుల చెల్లింపు విషయంలో రాష్ట్రప్రభుత్వాల బాధ్యతను తిరిగి నిర్దేశించాలి, లేదా క్రమబద్ధం చేయాలి అనే విషయాన్ని పరిశీలించటంవల్లనూ, ప్రణాళికా సమితి వసతులగురించి తిరిగి నిర్ధారణ చేస్తుందని భావించబడింది. రాష్ట్రప్రభుత్వాలతోనూ, కేంద్ర మంత్రిత్వ శాఖలతోనూ మరికొన్ని సంప్రదింపులు జరిపిన తర్వాత, ప్రణాళికా సమితి జాతీయ అభివృద్ధి మండలికి తగు సిఫార్సులను చేస్తుందనికూడా నిశ్చయించబడింది. దీనిదృష్ట్యా, మన నాల్గవ ప్రణాళిక పరిమాణం ఇంకా నిర్ణయింపబడలేదు. అయినా, ఈలోపల, 1969–70 వార్షిక ప్రణాళికకోసం రూ. 87.50 కోట్లను కేటాయించడమైనది — వివిధ రంగాల్లో మనకున్న తప్పనిసరి బాధ్యతలబట్టి. ఇందులో తెలంగాణా ప్రణాళికా వ్యయం రూ. 39.14 కోట్లు. 'ఓట్ ఆన్ అక్కౌంట్' లో ప్రణాళికా వ్యయంక్రింద చూపించిన రూ. 84.87 కోట్లను ఇప్పటి రూ. 87.50 కోట్లకు పెంచటానికి కారణం — ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకాల నిధులను రూ. 6.45 కోట్లనుంచి రూ. 9 కోట్లకు పెంచటం. తెలంగాణా 9 జిల్లాలకు ఒక్కొక్క జిల్లాకు కోటి రూపాయల చొప్పున రూ. 9 కోట్లు కేటాయించబడినై. ప్రాంతీయ సంఘానికి చెందినట్టి అభివృద్ధి ఉపసంఘం, ప్రణాళిక అడ్‌హాక్ సంఘం చేసిన సిఫార్సుల ప్రకారమూ, జిల్లాపరిషత్తులు చేసిన ప్రతిపాదనల ప్రకారమూ, ఈ కేటాయింపు పథకాలను నిర్ణయించటం జరిగింది. ఇదికాక పెద్ద నీటిపారుదల పథకాల క్రింద పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 6 కోట్ల మొత్తం కేటాయించబడింది. జంట నగరాలలో వసతుల అభివృద్ధికిగాను రూ. 40 లక్షలు, విశాఖపట్నంలో వసతుల అభివృద్ధికిగాను రూ. 10 లక్షలు కేటాయించబడినై.

## జీతాల అలవెన్సుల సవరింపు

ఏక సభ్యత్వంగల పే కమిషన్ సిఫార్సులను పరిశీలించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలను నివేదించటానికిగాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యాన ఒక అధికారుల సంఘం యేర్పాటుచేయబడిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ప్రధానమైన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జీతాల సవరింపు–ప్రతిపాదనల గురించి చర్చలు జరిపాక, అధికార్ల సంఘం ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలను నివేదించింది. ఈ

ప్రతిపాదనల దృష్ట్యా, ప్రభుత్వం ఉద్యోగుల ఇప్పటి జీతాలను సవరించింది. ఈ సవరింపు 19-3-69, అంటే ఈ తెలుగు ఉగాదినుంచి అమలులోకి వచ్చింది. వీటికి చెందిన కొన్ని ముఖ్యాంశాలు :

(1) ఇప్పటి 148 జీతాల స్కేళ్ళను 26 స్కేళ్ళగా క్రమబద్ధం చేయటం జరిగింది.

(2) 20 వర్గీకరణల వరకు, సవరించిన కొత్తజీతాల స్కేళ్ళలో ప్రతిదానికి సెలక్షన్ గ్రేడులను అనుమతించటం జరిగింది.

(3) సవరించిన జీతాలను వచ్చే ఉన్నతదశలో ఇప్పటి ఉద్యోగులు పొందవచ్చు—ఇందుకదనంగా, అయిదేళ్ల ఉద్యోగకాలానికి, ఇంకెక్కువ కాలానికి ఒక "వై జేజ్" ఇంక్రిమెంట్ కూడా పొందవచ్చు.

ఉత్తమ సామర్థ్యం ఉన్నవారిని ఆకర్షించేదుకై జీతాలను సవరించినప్పటికీ, ఇప్పటి ఉద్యోగుల్లో ప్రతి ఒక్కరూకూడా, కొత్తజీతాల ప్రకారం, అదనపు లాభాన్ని పొందగలుగుతారు.

ఉపాధ్యాయులకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు, జీతాలను సవరించే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తోంది. త్వరలో ఉత్తర్వులు జారీకాగలవు. రాష్ట్ర ప్రభుత్వం అయిదవ ఆర్థిక సంఘానికి ఈ అదనపు ఖర్చును భర్తీ చేయవలసిందని హేతుబద్ధంగా తెలియచేసింది. ఖర్చు యావత్తు ఈ సంఘపు తీర్పు ఫలితంగా భర్తీ కాగలదని ఆశిస్తున్నాం.

## 1967–68 లెక్కలు

1967-68 సంవత్సరపు రివిన్యూ వసూళ్లు, రివిన్యూ ఖర్చు వరుసగా రూ. 184.27 కోట్లు, రూ. 189.81 కోట్లు. తరుగు రూ. 5.54 కోట్లు. 1967-69 సంవత్సరపు పెట్టుబడి వ్యయం రూ. 27.33 కోట్లు. పబ్లిక్ ఋణం రూ. 40.08 కోట్లు పెరగ్గా, డిపాజిట్లు, ఋణాలు, అడ్వాన్సులు, మిగతా అప్పు పద్దులు, వీటికింద ఆదాయవ్యయాల బట్టి, నికరవ్యయం రూ. 2.28 కోట్లు అని తేలింది. ఈ వ్యవహారాలన్నిటి ఫలితంగా, ఆ ఏడాది రూ. 4.30 కోట్లు నిలవతో ముగిసింది—ప్రారంభంలో రూ. 63 లక్షల తరుగుకు బదులుగా.

## 1968–69 సవరించిన అంచనాలు

రివిన్యూ వసూళ్ళ ఖాతాన రూ. 199 కోట్ల మొదటి అంచనాస్థానే 1968–69లో సవరించిన అంచనా రూ. 235.79 కోట్లు వున్నది. 1968–69 మొదటి అంచనాస్థానే, సవరించిన అంచనాలో రూ. 36.79 కోట్ల అభివృద్ధి ఉన్నది. ఇందులో రూ. 17.70 కోట్ల పెరుగుదలలో కేంద్ర పన్నులు, సుంకాలకింద వసూళ్లు రూ. 5 30 కోట్లు ; భూమిశిస్తు కింద రూ. 2.25 కోట్లు : స్టేట్ ఎక్సైజుకింద రూ. 1.43 కోట్లు ; మోటారు బండ్లపై పన్నుకింద రూ. 2.27 కోట్లు; అమ్మకపు పన్నుకింద రూ. 5.35 కోట్లు; మిగతా వాటికింద రూ. 60 లక్షలు. కేంద్రప్రతిపాదిత పథకాలకు సహాయం కింద రూ. 4.09 కోట్లు ; 1966–67, 1968–69 మధ్య

కాలపు మార్కెట్ ఋణాల విషయంలో amortisation కేటాయింపు స్థానే ప్రత్యేక గ్రాంటుకింద రూ. 15 కోట్లు. అమాంబాపతు అభివృద్ధి ఋణాల *ab initio* మార్పిడి ద్వారా ఈ మార్కెటు ఋణాలు చెల్లించబడినై.

1968_69 బడ్జెటులోని రూ. 204.67 కోట్ల నుంచి, రివిన్యూ ఖర్చు 1968-69 సవరించిన అంచనాలలోని రూ. 239.27 కోట్లకు పెరిగింది. రూ. 34.60 కోట్ల పెరుగుదల ప్రధానంగా ఈ దిగువ పద్దులకింద జరిగింది :

| | | | రూ. కోట్లు. |
|---|---|---|---|
| వడ్డీ | ... | .... | 1.07 |
| జనరల్ అడ్మినిస్ట్రేషన్ | | .... | 1.52 |
| విద్య | .... | .... | 10.61 |
| వైద్యం | .... | ... | 1.06 |
| వ్యవసాయం | .... | .... | 1.64 |
| పబ్లిక్ వర్క్సు | .... | .... | 1 80 |
| క్షామ బాధితుల సహాయం | | .... | 13.30 |

మొత్తం రివిన్యూ ఖర్చు రూ. 239.27 కోట్లలో రూ. 14.63 కోట్లు రాష్ట్ర ప్రణాళికకు, రూ. 5.75 కోట్లు కేంద్ర ప్రతిపాదిత పథకాలకు వర్తిస్తాయి. మిగతా రూ. 218.89 కోట్ల మొత్తం ప్రణాళికేతర ఖర్చుకు సంబంధించినట్టిది.

పెట్టుబడి వినియోగం :

1968_69 బడ్జెటులో పెట్టుబడి వినియోగం కింద రూ. 33.68 కోట్లు కేటాయించబడినై. ఇప్పటి సవరించిన అంచనా ప్రకారం రూ. 38.87 కోట్లు. ఆ విధంగా రూ. 5.19 కోట్ల పెరుగుదల ఏర్పడింది.

పబ్లిక్ ఋణం :

పబ్లిక్ ఋణంకింద వసూళ్లు, పంపకాల ఫలితంగా, నికరం పెరుగుదల రూ. 24.66 కోట్లు.

ఈ పై వ్యవహారాల దృష్ట్యా, ఋణాలు, అడ్వాన్సులు, డిపాజిట్లు వగైరా వ్యవహారాల దృష్ట్యా, ఆ సంవత్సరం రూ. 97 లక్షల తరుగు రొక్కపు నిల్వతో ముగియవచ్చు.

## 1969_70 బడ్జెటు అంచనాలు

రివిన్యూ వసూళ్ళు :

1969_70 బడ్జెటు అంచనాల ప్రకారం, మొత్తం రివిన్యూ రూ. 254 79 కోట్లు వుంటుంది—1968_69 సవరించిన అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 235.79 కోట్లు. ఆ విధంగా పెరుగుదల రూ. 19.00 కోట్లు. (ఆర్థిక సంఘపు మధ్యంతర తీర్పు) అదనపు సహాయపు గ్రాంట్లకింద, యూనియన్ ఎక్సైజు సుంకం, మోటారుబండ్లపై పన్నులు, అమ్మకపు పన్ను, వడ్డీ వగైరాలకింద ఈ పెరుగుదల సమకూరింది—ప్రధానంగా,

ప్రణాళికా పథకాలకై కేంద్రం నుంచి లభించే రూ. 66.87 కోట్ల నుంచి, మొత్తం వ్యయంలో 30 శాతం గ్రాంటుకింద లభిస్తుంది. ఈ కేంద్ర సహాయంలో ఇప్పుడు అనుకొన్న రూ. 25 కోట్లు చేరివున్నాయి. 30 శాతం పోను మిగతా మొత్తం ఋణం కింద వుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ప్రణాళికా సమితి సహాయ విధానం ఈ విధంగా వుంటుంది.

రివిన్యూ ఖర్చు :

రివిన్యూ కాతాకింద, ఖర్చు బడ్జెటు రూ. 267.36 కోట్లను సూచిస్తోంది—1968–69 సవరించిన అంచనాల ప్రకారం రూ. 239.27 కోట్లు సూచింపబడినై. అంటే పెరుగుదల రూ. 28.09 కోట్లు. ఈ పెరుగుదల ప్రధానంగా యిలా జరిగింది :

(1) 1968-69 అంతానికి పూర్తిచేసిన ప్రణాళిక పథకాలకు కేటాయింపు ;

(2) జీతాల స్కేళ్ళ, అలవెన్సుల సవరింపు కేటాయింపు ;

(3) 1969 ఫిబ్రవరిలో మంజూరైన అధిక కరువుభత్యపు రేట్ల కేటాయింపు;

(4) గ్రేడ్ యింక్రిమెంటు వగైరాల మూలంగా ఖర్చులో మామూలుగా జరిగే పెరుగుదలకు కేటాయింపు.

మొత్తం రూ. 267.36 కోట్ల ఖర్చులో. రాష్ట్ర ప్రణాళిక ఖర్చు రూ. 15.97 కోట్లు అని అంచనా వేయబడింది. కేంద్ర ప్రతిపాదిత పథకాలకై ఖర్చు రూ. 10.73 కోట్లు. మిగతా రూ. 240.66 కోట్లు ప్రణాళికేతర ఖర్చుకు సంబంధించినట్టిది. ఇందులో తుఫానుబాధితుల సహాయ కార్యక్రమాలకుగానునిర్దేశించిన రూ. 13.83 కోట్లు కూడా ఇమిడి వుంది. ప్రణాళికకు వర్తించని కొత్తగా ఖర్చు అయ్యే పథకాలేవీ బడ్జెటులో చేర్చబడలేదు

పెట్టుబడి వినియోగం :

ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలపై పెట్టుబడి వినియోగం రూ. 39.74 కోట్లు వుంటుంది. వినియోగంలోని ముఖ్య అంశాలు:

| | | రూ. కోట్లు |
|---|---|---|
| నాగార్జునసాగర్ ప్రాజెక్టు | .... | 10.40 |
| పోచంపాడు ప్రాజెక్టు | .... | 6.00 |
| తుంగభద్ర ఎగువ కాలవ రెండవ దశ | .... | 1.72 |
| చిన్న నీటివనరుల కార్యక్రమం | .... | 1.91 |
| శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పథకం | ... | 3.50 |
| బలిమెల ఆనకట్ట | .... | 1.00 |
| ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ | .... | 0.50 |

| | | |
|---|---|---|
| ఎగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషన్ | .... | 1.00 |
| డిబెంచర్ భాగస్వామ్యం (ఆంధ్రప్రదేశ్) | | |
| కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు | .... | 3.00 |
| రాజమండ్రివద్ద రోడ్డు-రైల్వే వంతెన | .... | 0.80 |

అప్పులు :

అప్పులు మొత్తంమీద రూ. 125.58 కోట్లు వుండవచ్చు. ఇందులో రూ. 90.31 కోట్లు పాత ఋణాల చెల్లింపులకు వినియోగం కావాలని ప్రతిపాదించ బడింది. మిగతా రూ. 35.27 కోట్లు పెట్టుబడి కార్యక్రమానికై వినియోగం అవుతుంది. తాత్కాలిక వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, వాటి చెల్లింపుకూడా ఈ మొత్తంలో చేర్చబడింది.

డిపాజిట్లు వగైరా :

1969-70 లో కంటింజెన్సీ నిధితోసహా డిపాజిట్లు అడ్వాన్సుల ఫలితంగా రూ. 16.50 కోట్లు నికరంగా సమకూరవచ్చు.

రొక్కపు నిల్వ :

ఈ పై వ్యవహారాల ఫలితంగానూ, ఋణాలు, అడ్వాన్సుల వ్యవహారాల ఫలితంగానూ, ఈ సంవత్సరం రూ. 20.82 కోట్ల తరుగు నిలవతో ముగియవచ్చును.

జై హింద్ !

(The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 28th August. 1969)

## APPENDIX

*Speech of Sri K. Vijaya Bhaskara Reddy, Minister for Finance, presenting the Final Budget for 1969-70 to the Andhra Pradesh Legislature on the 23rd August, 1969.*

SIR,

I rise to present the Final Budget of Andhra Pradesh for the year 1969-70.

When the 'Vote on Account' was taken in the last Session we had expected that the Award of the Finance Commission would have been received and the size of the Plan determined before the presentation of this Budget. We had also hoped that the principles of allocation of Income and expenditure between the two regions would be finalised in the meantime. Unfortunately, these expectations have not yet materialised. We have therefore to content ourselves in the Budget merely with revisions of estimates in the light of Preliminary Accounts for 1968-69 and latest forecasts of receipts and expenditure. Hon'ble Members will now have an opportunity to discuss the individual demands on grants which cover the expenditure incurred during the 'Vote on Account'.

### REVIEW ON ECONOMIC TRENDS

On the agricultural front, there have been several setbacks during the year 1968-69. The failure of the monsoon in the first three months of the Agricultural year 1968-69 severely affected the Kharif sowings and transplantation of paddy in large parts of the State. Most of the Minor and Medium Irrigation sources in the State were almost dry till the end of August, 1968. The State was next subjected to the revages of severe cyclones during October and November, 1968 due to which plantations and some standing crops in certain areas of the State, especially, parts of Srikakulam and Krishna districts were affected. In May, 1969, the State was again hit by a cyclone of unprecedented intensity which resulted in serious loss of life and property, and crops over 5 lakh acres were lost or badly damaged. Due to the unfavourable seasonal conditions during 1968-69 the output of food-grains had declined by 15.04 lakh tons as compared to the output in 1967-68 according to the final forecast estimates. The output of rice is estimated to have fallen by 27.8 per cent as compared to the production in 1967-68.

I will now give a brief review of the programmes of the various Departments.

### AGRICULTURE

The High Yielding Varieties Programme has gained momentum and it is proposed to bring each year 10 lakh additional acres under this programme. A pilot project for introducing P. 216 F. Cotton and Sea Island Cotton in Tungabhadra Project area in Rabi season is proposed to be launched in the irrigated cotton growing areas. To intensify the measures for control of pests and diseases, one more mobile plant protection squad for each district has also been proposed to be established.

## Co-operation

The Co operative Central Banks have advanced Rs. 25.18 crores between April and November 1968 while the total advances for the previous year amounted to only Rs. 19.47 crores. The overall lending programme of the Co-operative Land Mortgage Banks has increased from Rs. 11.14 crores during 1967-68 to Rs. 17.31 crores during 1968-69.

So, far 66 Area Development Schemes have been formulated for land development to be financed by land mortgage banks involving a financial outlay of Rs. 33.93 crores for development of 2.45 lakhs of acres. The Agricultural Refinance Corporation which would provide assistance to the extent of 90% of the outlay, has so far sanctioned 38 schemes covering an outlay of Rs. 14 11crores. The programme of land mortgage banks for 1969-70 is to issue loans for Rs. 25 crores to develop 2.20 lakhs of acres, of this Rs. 15 crores will be spent on normal development schemes, Rs. 7.50 crores on area development schemes and Rs. 2.50 crores on ayacut development schemes.

To hold the price-line, Government have taken a number of measures with financial assistance provided by Government of India by organising a chain of consumers co-operatives in cities, urban and semi-urban areas. Supar Bazaars (Departmental Stores) have been set up in the twin cities of Hyderabad and Secunderabad, Visakhapatnam and Kurnool. Departmental Stores are expected to be set up shortly at Guntur, Rajahmundry, Warangal and Kakinada. There are also 27 Co-operative Central Stores functioning in the State. The annual total turnover of the Central Stores including Departmental Stores is around Rs. 460 lakhs.

The Andhra Pradesh Co-operative Societies Act, 1964 came into force on 1-8-1964. Government propose to amend the above Act, to provide among others:

(*i*) That no person shall be a member of more than two Managing Committee of a Co-operative Societies of which only one shall be an open Society;

(*ii*) that no person shall hold office as a member of a Managing Committee of a Co-operative Society for more than two consecutive terms; and

(*iii*) that 90% of the sums borrowed by every primary agricultural credit society shall be disbursed to small farmers towards shot-term loans, so that the maximum amount of short term loan to a member shall not exeed Rs. 1,500 for a crop season.

In the same amendment bill, it is also proposed to simplify the procedure for recovery of co-operative dues and to apply the provisions of the Deposit Insurance Corporation Act, 1961 to Co-operative Societies.

## Animal Husbandry

Ten Pedigree Jersey Bulls at an estimated cost of Rs. 5 lakhs have been donated by the farmers of Lincolnshire to strengthen the

cross-breeding programme in the State. The construction of the Bacon Factory at Gannavaram has been completed and it now engaged on trial.

EDUCATION

*Introduction of Two-year Intermediate Course with effect from 1969-70* :—The new pattern of Secondary Education recommended by the Education (Kothari) Commission was already implemented in this State from the academic year 1964-65 when an integrated syllabus was drawn up and introduced from the 6th class of that year The first batch of students under the new system has completed 10th class in 1968-69. Those who pass out of 10th class examination will be admitted to the two year Intermediate Course. The existing one-year P.U.C. and the first year of the Two-year Intermediate Course will be run concurrently during 1969-70 and there will be no one-year P.U.C. Course from 1970-71. All the existing Higher Secondary and Multipurpose Schools in the State which are not approved for conversion into Junior colleges will be converted into High Schools with effect from 1969-70.

A Separate Board of Intermediate Studies has been constituted for dealing with some aspects of the new pattern of educatern. The syllabi for the Two-year Intermediate Course have already been finalised.

The Government after examination of the reports of Inspection Committees constituted by the Universities and in consultation with the Director of Public Instruction decided to convert certain schools into Junior Colleges. The Universities have been requested to arrange for adding one or two classes in the existing colleges on account of the introduction of the Two year Intermediate Course from 1969-70 in their colleges also.

Government have issued orders including Telugu medium in the Junior College Course commencing from 1969-70. English medium will continue in professional college and also in post-graduate studies for some time to come. In all the Junior colleges the medium of instrnction shall be Telugu and in the existing degree colleges there shall be at least one section in Telugu medium besides English medium, as Telugu medium will be gradually taken to degree level. If any college proposes to have any other medium, prior permission of Government has to be obtained.

It is also proposed to introduce Urdu medium at the Intermediate level in some selected institutions.

Recently Government have decided to implement with effect from 1-4-1966 the revised scales of pay recommended by the University Grants Commission and Government of India in respect of the teachers in the three Universities in the State. Also the State Government have made out a convincing case before the Fifth Finance Commission for extra devolution to help them in implementing the recommendations of the Education (Kothari) Commission with regard to pay scales of school teachers. We are hopping that the likely expenditure in this regard has been taken note by the Finance Commission in its Final Award which has been submitted to the President

A decision would be taken in this regard in the light of the Final Award of the Finance Commission after it is published.

IRRIGATION

*Nagarjunasagar Project*:—Work on the Nagarjuna dam is nearing completion. The construction of masonry dam and deck concreting of all the 26 spans of the road bridge has been completed. Construction of parapets, raising of hoist bridge piers to top level, installation of gantry crane etc., are in progress.

Work on the Nagarjunasagar canals is in good progress Irrigation potential was created for 1 lakh acres in 1968-69, bringing the total to 7·5 lakh acres.

The expenditure incurred on the project upto 31st March, 1969 is Rs. 146·68 crores. The provision made for expenditure on Nagarjuna project in 1969-70 is Rs 10·4 crores, of which Rs. 1·4 crores for Dam, Rs. 8 5 crores for Righ Canals and Rs. 5·5 crores for Left Canals. It is expected that by November 1969 an additional irrigation potential of 2 lakh acres would be created, bringing the total irrigation potential to 9 5 lakh acres.

*Pochampad Project*:—Work on the Pochampad dam and canals is in brisk progress.

The expenditure incurred on Pochampad Project from commencement to end of 31st March 1969 is of the order of Rs. 11 crores. The provision made for expenditure on Pochampad project in 1969-70 is Rs. 6 crores. It is also proposed to seek additional Central assistance, to ensure the completion of works to the extent necessary to create irrigation potential for 40,000 acres by June, 1970.

*Other Schemes*:—The total outlay proposed for 1969-70 for major and minor irrigation schemes is Rs. 947 lakhs. On the Tungabhadra Project High level Canal Stage II. it is programmed to spend Rs. 40 lakhs in Andh a area and Rs. 132 lakhs towards Andhra share of the works in the Tungabhadra Board are totalling to Rs. 172 lakhs on this scheme.

A provision of Rs. 21·84 lakhs is also made for investigation of schemes, Rs. 5 lakhs for Flood Control, Drainage, Water logging and anti-sea erosion work and Rs. 5 lakhs for Engineering Research in the Budget.

In 1969-70 an outlay of Rs. 241 lakhs is proposed for Minor Irrigation Programme to create an additional irrigation potential of 61,000 acres. This outlay includes an amount of Rs. 31 lakhs for taking up minor irrigation works, under Special Telangana Development Schemes.

During the current year, it is proposed to make a start with the Vamsadhara Project Stage I. The Vasmadhara Project has been under consideration for a long time. It is now proposed to have the project in two stages. The estimate for the first stage of the Project comprising the Gotta reservoir and the left bank canal, is ready and will be taken up for execution. The second stage of the project will be considered after investigation is completed,

Pulivendla scheme, which will serve the backward Rayalaseema region, has been accorded priority. The process regarding the collection of advance betterment levy has already been initiated and as soon as three-fifths of the first instalment of the advance betterment levy, as required under the Andhra Pradesh Irrigation ( Betterment Contribution and Advance Betterment Contribution ) Act, 1955, is collected, the work will be sanctioned. The work will be started during the current year. Provision has also been made for Gajulandinne Project which is also situated in a backward area and this medium size project will be taken up for execution this year.

The Godavari Barrage scheme has assumed importance in view of the need for replacing the present anicut at Dowlaishwaram, which is more than a century old by a barrage. The scheme has already been notified under the Andhra Pradesh Irrigation (Betterment Contribution and Advance Betterment Contribution) Act, 1955 and threefifths of the first instalment of advance betterment levy has been collected. The scheme will be sanctioned and taken up for execution during the current year.

The ayacut under the Nizamsagar reservoir has been suffering due to lack of sufficient water for irrigation. It is proposed to take up the remodelling of the Nizamsagar distributaries during the current year, so that water to the existing ayacut can be assured.

The ryots have shown considerable interest in respect of the Somasila Project, which will serve not only the existing Pennar delta, but also new areas in Nellore district. The estimate for the scheme is under preparation. Further work of localisation and notification under the Andhra Pradesh Irrigation ( Betterment Contribution and Advance Betterment Contribution ) Act, 1955 will be taken on hand during the current year. As soon as these various process are completed, the work will be sanctioned. It should be possible to start the execution of the project during 1970-71.

A tentative provision of Rs. 2 crores has been proposed for 1969-70 for taking up drainage schemes in the Krishna and Godavari Deltas on the assumption that collections of this order would be made under the Andhra Pradesh ( Krishna and Godavari Delta Area ) Drainage Cess Act. However, on account of the recent cyclone, the collection of the cess has been retarded. In view of this, the Govern- of India have agreed to extend a loan assitance of Rs. 8 crores to enable Government to take up the execution of some of the important and urgent drainage schemes in the delta during this year.

## POWER

During the Fourth Five year Plan we propose to increase the installed capacity by 482.5 M. W. by commissioning Ramagundam Thermal 'B' Station, Kothagudem III Stage and Lower Seleru Hydro Electric Scheme. The available generating capacity by the end of 1968-69 was 580.4 M. W. (as against installed capacity of 645.5 M.W. after making allowance for uneconomic thermal, diesel and gas sets.)

The power demand which is now of the order of 430.5 M.W. is likely to increase to abouf 1107 M. W. by the end of the Fourth Five-Years Plan.

The Government propose to lay continued emphasis on rura elec rification and to this end. it is proposed to take up electrification of 1107 new viliages and energisation of 40,000 Agricultural pumpsets during 1969-70.

*Srisailam Project :*—Excavation of foundations in Blocks 7 to 10 has been completed Work on the filling up of the foundations of the Dam in the deep river portion has also on the construction of road bridge is in progress.

The total expenditure incurred on the Project from commencement to end of March, 19 9 is of the order of Rs. 22 crores. A provision of Rs. 3.5 crores is made for this Project in 1969-70.

## INDUSTRIES

In order to stimulate rapid industrialisation throughout the State, the Government have decided to offer various facilities and incentives to entrepreneurs wishing to set up industries. It is hoped that this will attract a large amount of investment in the industrial sector in the State.

The State Government are continuing their efforts to persuade the Government of India to rectify the regional imbalance by setting up important Central Sector projects in the State The Government of India have issued a letter of intent for the Occidental Petroleum Co., U. S. A. to set up a fervilizer factory at Visakhapatnam. We are also pressing the Government of India to establish a coal based Fertiliser factory in the State considering the importance of utilising our large coal deposits.

Government of India decided in 1964 to set up a Zinc Smelter Plant at Visakhapatnam. The progress of execution has, however, been slow. At the instance of the Government of India, the Polish Consultants have visited Hyderabad and Visakhapatnam and held discussions with the officials of the State Government. It is hoped that this will be included in the Fourth Plan and expeditious action will be taken to set up this project at Visakhapatnam.

Our State Government have also been pressing the Government of India to take an early decision to locate the Fifth Steel Plant in Visakhapatnam, in the light of the recommendations of the Anglo-American Consortium.

The Indo-Nippon Precision Bearings Project in the State Public Sector is making steady progress and it is expected that this will go into production by about March/April 1970. The Republic Forge Company which is also in the State Public Sector has recently gone into production.

In the Small Scale Sector, efforts have been made to organise District Industrial Seminars and intensive compaigns in collaboration with financial institutions like the State Bank of India, State Financial Corporation, etc. As a result of these efforts, the State Bank of India alone has sanctioned advances for working capital to several industries to the extent of Rs. 12 crores in 1968-69 as against Rs. 6.67 crores in 1967-68. The State Bank of Hyderabad has, similarly, sanctioned advances to the extent of Rs. 6.80 crores in the current year as against Rs. 3.62 crores last year.

With a view to augment the supply of water to industries at Visakhapatnam, the Government have sanctioned investigation of the scheme of drawing Godavari water to Visakhapatnam through pipe-lines. As this will take time and as the need to strengthen the water supply position at Visakhapatnam is immediate, Government have also sanctioned the Mehadrigadda Reservoir Scheme.

## ANNUAL PLAN

At the time of the presentation of the Interim Budget, the Chief Minister had mentioned that the exact size of our Fourth Plan was yet to be determined. Subsequently, the Draft Fourth Plan was discussed by the National Development Council in April, 1969 and there as general agreement that the outlay for the State's Sector was inadequate and that it should be raised. Taking this into consideration it was decided that the Planning Commission would make a re-assessment of resources on the basis of report of the Finance Commission and after considering the question of re-scheduling or rationalisation the liability of States for repayment of debts during the Plan period, it was also decided that the Planning Commission would make necessary recommendations to the National Development Council after further discussion with the State Governments and the Central Ministries. In view of this, the outlay on our Fourth Plan has not yet been finalised. However, in tke meanwhile, an outlay of Rs. 87.50 crores has been provided in the Budget for the Annual Plan 1969-70 taking into account our inevitable commitments in various sectors. Out of this, the Plan outlay on Telangana is Rs 39.14 crores The increase in the Plan outlay from Rs. 84-87 crores provided in the 'Vote on Account' Budget to the present outlay of Rs. 87.50 crores is due to the funds provided for Special Telengana Development Schemes having been increased from Rs. 6-45 crores to Rs. 9 crores. The amount of Rs. 9 crores has been allotted at the rate of Rs. 1 crore to each of the 9 districts of Telangana and the schemes to be taken up from this provision have been finalised on the basis of the proposals made by the Zilla Parishads and the recommendations of the Sub-Committee on Development and the *Ad hoc* Committee on Planning of the Regional Committee on planning of the Regional Committee. Besides this, an amount of Rs. 6 crores has been allotted for Pochampad Project under Major Irrigation and Rs. 40 lakhs have been provided for improvement of amenities in the twin cities and Rs. 10 lakhs for Visakhapatnam.

## REVISION OF SCALES AND ALLOWANCES

Hon'ble Members are aware that an Officers' Committee was appointed under the Chairmanship of the Chief Secretary to Government to examine the recommendations of the One-Man Pay Commission and submit proposals to Government. After discussing various proposals on the revision of pay scales with the representatives of the main Service Associations, the Officers' Committee submitted necessary proposals to Government. Based on these proposals Govern- have revised the existing pay scales of its employees with effect from 19-8-1969, the New Year Day of the current Yelugu year. Some of the important features are that.

(1) the existing 143 pay scales have been rationalised into 26 evised classification ;

(2) selection grades have been allowed for each of the revised scale of pay upto twenty classifications ; and

(3) the existing employees are allowed to get their pay fixed in the revised scale at the next higher stage plus one weightage increment for a service of 5 years and above in the existing grade.

While the pay scales have been revised upwards with a view to attract the best talent, every one of the existing employees would also get additional benefit as a result of pay fixation in the revised pay scales.

The revision of pay scales for teachers and employees of Local Bodies is under the active consideration of Government and orders are expected to be issued shortly. The State Government have made out a convincing case before the Fifth Finance Commission for reimbursement of the extra expenditure on this account and we are hoping that the entire expenditure would be covered by its Award.

ACCOUNTS 1967–68

Revenue receipts and revenue expenditure for the year 1967–68 amounted to Rs. 184.27 crores and Rs. 189.81 crores respectively, thus revealing a deficit of Rs. 5.54 crores. Capital outlay during the year 1967–68 amounted to Rs. 27.33 crores. While the public debt increased by Rs. 40·08 crores, incomings and outgoings under deposits, loans and advances, and other debt heads registered a net outgoing of Rs. 2.28 crores. As a result of all these transations, the year closed with a balance of Rs. 4.30 crores as against the opening balance of *minus* Rs. 63 lakhs.

REVISED ESTIMATES 1968–69

*Revenue Receipts* :—Against the original estimate of Rs. 199 crores, the revised estimate in the year 1968–69 stands at Rs. 235.79 crores. There is an improvement of Rs. 36.79 crores in Revised Estimate over the original estimate 1968–69. Out of this, the increase of Rs. 17.70 crores is due to increased receipts under Central taxes and duties (5.30), Land revenue (2.25), State Excise (1.43), Taxes on Vehicles (2.27) Sales Tax (5.85), and others (0.60). The balance of Rs. 19.09 crores comprises Rs. 4.09 crores assistance for centrally sponsored schemes and Rs. 15 crores special grant in lieu of amortisation provision in respect of market loans for the period 1966-67 to 1968–69 paid by *ab initio* conversion of miscellaneous development loans.

*Revenue Expenditure* :—The expenditure has risen from Rs. 204.67 crores in Budget Estimate 1968–69 to Rs. 239 27 crores in Revised Estimate 1968–69. The increase of Rs. 34.60 crores in mainly on account of increases under the following heads :—

| | Rs. in Crores. |
|---|---|
| Interest | 1.07 |
| General Administration .. .. | 1.52 |
| Education .. .. | 10.61 |
| Medical .. .. | 1.06 |
| Agriculture .. .. | 1.64 |
| Public Works .. ... | 1.80 |
| Famine Relief .. .. | 18.30 |

Out of the total revenue expenditure of Rs. 239.27 crores a sum of Rs. 14.68 crores relates to State Plan and Rs. 5.75 crores under Centrally sponsored schemes. The balance of Rs. 218.89 crores represents non-plan expenditure.

*Capital outlay* :—The Budget for 1968-69 provided for the capital outlay of Rs. 38.68 crores. The Revised Estimate has now been placed at Rs. 38.87 crores. There is thus an increase of Rs. 5.19 crores.

*Public Debt*.—The receipts and disbursements in the public debt account for a net increase of Rs. 24·66 crores.

After taking into account the above transactions and those under loans and advances, deposits, etc., the year was expected to close with a minus cash balance of Rs. 0.97 crore.

BUDGET ESTIMATES 1969-70

*Revenue Receipts*.—The Budget Estimates 1969-70 envisage a total revenue of Rs. 254 79 crores as against the Revised Estimates of Rs. 235.79 crores for 1968-69, thus recording an increase of Rs. 19 crores which has occured mainly on account of additional grants-in-aid (Interim Award of Finance Commission) and increased receipts expected under State Share of Union Excise Duty, Taxes on Vehicles, Sales Tax, Interest, etc.

Out of the total Central assistance of Rs. 66 87 crores towards plan schemes inclusive of Rs. 25 crores now assumed, credit for 30% of the total assistance has been taken as grant and the balance as loan as this is the approved pattern of assistance of the Planning Commission from this financial year onwards.

*Revnue Expenditure*.— The expenditure budget provides for Rs. 267·36 crores on revenue account as against Rs. 239.27 crores in the Revised Estimates for 1968-69 resulting in an increase of Rs. 28.09 crores. This increase in mainly due to the following :

(1) provision for Plan schemes completed by the end of 1968-69 ;

(2) provision for revision of pay scales and allowances;

(3) provision for enhanced rates of dearness allowance sanctioned in February, 1969; and

(4) provision for normal growth in expenditure on account of grade increments, etc.

Out of the total expenditure of Rs. 267-36 crores the State Plan expenditure is estimated at Rs. 15.9/ crores and expenditure. On Centrally sponsored schemes at Rs. 10.78 crores. The balance of Rs. 240 66 crores represents non-plan expenditure which also includes Rs. 13.83 crores towards relief measures on account of cyclones No schemes of new expenditure outside the plan are included in the Budget Estimates.

*Capital outlay.* -The Capital outlay on the Plan and Non-Plan schemes will be Rs. 39 74 crores. Principal items of outlay are.—

| | | *Rs. in Crores* |
|---|---|---|
| Nagarjunasagar Project | .. | 10.40 |
| Pochampad Project | | 6.00 |
| Tungabhadra High Level Canal-II Stage | .. | 1.72 |
| Minor Irrigation Programme | .. | 1.91 |
| Srisailam Hydro Electric Scheme | | 3.50 |
| Balimela Dam | | 1.00 |
| Andhra Pradesh Industrial Development Corporation | .. | 0.50 |
| Agro-Industries Corporation | . | 1.00 |
| Debenture Participation (Andhra Pradesh Central Co-operative Land Martgage Bank) | .. | 3.00 |
| Road-*cum*-Rail Bridge at Rajahmundry | .. | 0.80 |

*Borrowings* — The gross borrowings are expected to be of the order of Rs. 125.58 crores of which Rs. 90.31 crores are proposed to be utilised for repayments of old loans while the balance of Rs. 35.27 crores will be utilised for financing the capital programme. These include temporary ways and means advances and their repayment.

*Deposits etc.*—Deposits and advances including the Contingency Fund in 1969-70 are expected to result in a net accretion of Rs. 16 50 crores.

*Cash Balance.*—As a result of the above transactions and transactions in Loans and Advances the year is expected to close with a *minus* balance of Rs. 20.82 crores.

*JAI HIND*

---